www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

సంపుటి : 17 | సంచిక : 218 | కర్నూలు,తిరుపతి,కడప,అనంతపురం,హైదరాబాద్ | గురువారం, మార్చి,26, 2026 | Thursday, March,26, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 2/-

## చంద్రగిరి కోట వద్ద క్షుద్రపూజలు


shutterstock.com · 2605657001

తిరుపతి,మార్చి25(ఆర్ఎన్ఎ): చంద్రగిరి కోట వద్ద క్షుద్రపూజల ఆనవాళ్లతో కలకలం రేగింది. సోమవారం అర్ధరాత్రి కోట పడమర ప్రవేశ ద్వారం వద్ద నడిరోడ్డుపై పసుపు, కుంకుమ, నిమ్మకాయలు పెట్టి వింత ఆకృతులతో ముగ్గులు వేసి ఉన్నారు. కోటకు సెక్యూరిటీ సిబ్బంది ఉండగా నడిరోడ్డుపై పూజలు ఎలా చేశారనే అనుమానం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. గతంలో కూడా గుప్తనిధుల కోసం అనేకమంది పూజలు చేసి వుండడంతో ఈ విషయాన్ని పురావస్తుశాఖ అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. పోలీసులు కూడా ఆరా తీస్తున్నారు.



## అమెరికా ఒక 'ఉగ్రవాద' దేశం

### కిమ్ జోంగ్ ఉన్ సంచలన వ్యాఖ్యలు

డిల్లీ: ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ మరోసారి అమెరికాపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ సమావేశంలో ప్రసంగించిన ఆయన, అమెరికాను ఒక ఉగ్రవాద రాజ్యంగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా శాంతికి విఘాతం కలిగిస్తున్నది అమెరికా సైనిక విధానాలేనని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో కిమ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



## మీరేమైనా రాజులా..

## ఆ చిన్నారిని స్టేషన్‌కు రప్పిస్తారా?

### అత్యాచార కేసులో సుప్రీం ఆగ్రహం

ఢిల్లీ: నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచార ఘటనలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఏమాత్రం సున్నితత్వం లేకుండా బాలిక, ఆమె తల్లిదండ్రుల తో వ్యవహరించారని గురుగ్రామ్ పోలీసులపై మండిపడింది. క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన తీరును తప్పుప డుతూ.. ఇది అత్యంత దారుణమైన ప్రవర్తన అని, వారిని అగౌరవించ డమేనని మందలించింది. ఈ లైంగిక దాడి కేసులో పోలీసుల స్పందన సరిగా లేదని ఆరోపిస్తూ బాధితురాలి తల్లిదండ్రులు అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. వారి పిటిష న్‌పై బుధవారం మరోసారి విచారణ జరిగింది. "దర్యాప్తులో భాగంగా ఆ చిన్నారి వద్దకు వెళ్లకుండా తననే పోలీ సు స్టేషన్‌కు రప్పించడం సిగ్గుచేటు. మీరు బాధితురాలి ఇంటికి ఎందుకు వెళ్లలేదు. మీరేమైనా రాజులా..?" అని సుప్రీం ధర్మాస నం ప్రశ్నించింది. అలాగే ఈ నేరాన్ని పోక్సో చట్టంలోని సెక్షన్ 6 నుంచి సెక్షన్ 10కి ఎందుకు మార్చారని అడిగింది.



## ఇరాన్‌తో యుద్ధానికి తెరపడే సమయం

### 15 సూత్రాల శాంతి ప్రణాళికను పంపిన అమెరికా

వాషింగ్టన్: ఇరాన్‌తో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా కీలక ముందడుగు వేసింది. యుద్ధాన్ని నిలిపివేసి, అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు 15 సూత్రాల తో కూడిన ఒక విస్తృత ప్రణాళికను ఇరాన్‌కు పంపింది. మరోవైపు, ఒక ఒప్పందం కుదుర్చుకోవడా నికి ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం..



## ఏప్రిల్ మొదటి వారంలో.. హైదరాబాద్‌కు ప్రధాని నరేంద్ర మోడీ

హైదరాబాద్, : ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ మొదటి వారంలో తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు, మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు హైదరాబాద్‌కు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా నగరంలో నిర్వహించే ఒక భారీ బహిరంగ సభకు ఆయన హాజరవుతారు. అక్కడి నుంచే వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శ్రీకారం చుడతారని సమాచారం. లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని మోదీ తెలంగాణకు రావడం ఇదే తొలిసారి కావడంతో, ఈ పర్యటనపై రాజకీయంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటిందిఈ పర్యటనలో భాగంగా వరంగల్‌లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బీబీనగర్ ఎయిమ్స్ లో కొత్తగా నిర్మించిన పలు బ్లాకులు, అలాగే పూర్తయిన జాతీయ రహదారులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటితో పాటు, హైదరాబాద్ నుండి యాదాద్రి వరకు ప్రతిపాదించిన ఎంఎంటీఎస్ రెండో దశ రైల్వే ప్రాజెక్టుకు, ప్రాంతీయ వలయ రహదారి ఉత్తర భాగానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్నారు.

ఈ ప్రాజెక్టులు రాష్ట్ర రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తా యని భావిస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై పార్టీ పరంగా సమాచారం రావడంతో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు సన్నద్ధమవు తున్నాయి. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో శనివారం జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఈ విషయంపై ప్రాథమికంగా చర్చించారు. ప్రధాని మోదీ అధికారిక పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, కార్యక్రమాల టైమింగ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నుండి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ కార్పొరేషన్, మల్కాజిగిరి కార్పొరేషన్లకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ కీలక సమయంలో ప్రధాని మోదీ రాష్ట్రానికి రానుండటంతో తెలంగాణ బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది.



## తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ కొరత

### నగరంలో పలుచోట్ల పెట్రో బంకుల మూత

### బంకుల ముందు క్యూ కడుతున్న వాహనదారులు

హైదరాబాద్, : అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధంతో భారతదేశ వ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్‌కు కొరత ఏర్పడింది. కొన్ని రోజులుగా ప్రజలు వంట గ్యాస్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పెట్రోల్ నిల్వలు కూడా దేశంలో తగ్గిపోయాయన్న ప్రచారంతో బంకుల ముందు వాహనదారులు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. క్యూ కట్టి మరీ బంకుల నుంచి పెద్దఎత్తున ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోనూ అవసరం లేకున్నా లీటర్ల కొద్దీ పెట్రోల్ కొనుగోలు చేస్తున్నారు వాహనదారులు. దీంతో పలు బంకులు తాత్కాలికంగా మూతపడ్డాయి. నగర వ్యాప్తంగా చాలా బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ప్రజలు మరింతగా ఆందోళన చెందుతున్నారు. పెట్రోల్ కొరతతో ఇబ్బందులు తప్పవన్న వదంతులే ఇందుకు కారణం. అయితే, దీనిపై తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన చేసింది. లంగాణలో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. పీఆర్ఎస్‌వో లకి విరుద్ధంగా ప్రజలు, బంకుల యాజమాన్యాలు ప్రవర్తించవద్దని చెప్పింది. అవసరాన్ని బట్టి మాత్రమే పెట్రోల్, డీజిల్ కొనాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. సప్లయ్ చైన్స్ సరిగ్గా పని చేస్తున్నాయని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని తెలిపింది. మరోవైపు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అడ్వైజరీ జారీ చేసింది. పెట్రోల్, డీజిల్ కొరత వదంతులు పూర్తిగా నిరాధారమైనవని తెలిపింది. భారతదేశంలో పుష్కలంగా ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా సరఫరా నడుస్తోందని.. బీపీసీఎల్ పూర్తిస్థాయిలో పనిచేస్తోందని అడ్వైజరీలో తెలిపింది. పెట్రోల్, డీజిల్ కొరతతో రాష్ట్రవ్యాప్తంగా వాహనదారుల ఆందోళన నేపథ్యంలో తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పందించింది. పెట్రోల్, డీజిల్ కొరత ఉందన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేసింది. సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాలతో తప్పుడు ప్రచారాల కారణంగా ప్రజలు అనవసరంగా పెట్రోల్ బంకులను పరుగులు తీస్తూ, ట్యాంకులు నింపుకుంటున్నారని తెలిపింది. ఈ భయాందోళనల కారణంగా సాధారణ స్థాయి కంటే 2.5 నుంచి 3 రెట్లు అధికంగా అమ్మకాలు జరుగుతు న్నాయని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తెలిపింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలి కంగా ఇంధన నిల్వలు తగ్గినట్లు కనిపిస్తున్నాయని పేర్కొంది. రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని స్పష్టంచేసింది. సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని.. సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతుందని తెలిపింది. పెట్రోల్ లేదా డీజిల్‌ను క్యాన్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని.. ఇది నిబంధనలకు విరుద్ధమని పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. ఇంధనాన్ని తప్పుగా నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం తెలిపింది. భయాందోళనలతో అధికంగా ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించింది.



## ఐదు టవర్లుగా సెక్రెటేరియట్ ఐకానికి టవర్

### వేగంగా ఐదు టవర్ల నిర్మాణం పనులు - పనులను పరిశీలించిన మంత్రి నారాయణ




అమరావతి,మార్చి25: రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్‌కు ఐకానిక్ టవర్లు డిజైన్ చేశామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. అత్యాధునిక దయాగ్రిడ్ టెక్నాలజీతో వీటి నిర్మాణం జరుగుతోందన్నారు. బుధవారం రాజధానిలో నిర్మిస్తున్న హెచ్ఓడీ టవర్ –3 కార్నర్ నోడ్ అమర్చే పనులకు మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో 4 నెలల పాటు ఈ పనులకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు. ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక్గ ÷నాన్స్ మోడల్ ఇచ్చారని చెప్పారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా రాజధాని అమరావతికి ఖర్చు పెట్టడం లేదని పేర్కొన్నారు. అమరావతి సెల్ఫ్గ ÷నాన్స్ సిటీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కానీ కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ పని చేస్తే.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్‌తో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు.



## సోనియా గాంధీకి.. అస్వస్థత

### ఆస్పత్రిలో చేరిక

ఢిల్లీ,: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను నిన్న సాయంత్రం ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రి లో చేర్పించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉ ందని,వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని ఆస్పత్రి వర్గాలు తెలి పాయి. వాతావరణ మార్పుల కారణంగా శ్వాస తీసుకోవ డంలో ఇబ్బంది తలెత్త డంతో పాటు ఛాతీలో అసౌకర్యంగా అనిపించడం తో కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తరలిం చినట్లు తెలుస్తోంది. సోనియా గాంధీ (79) వెంట ఆమె కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియా ంక గాంధీవాద్రా కూడా ఉన్నారు. ప్రత్యేక వైద్య బృందం సోని యా ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఆమెకు వైద్యుల బృందం చికిత్స అందిస్తోందని, ఆందోళన చెందాల్సి నంత తీవ్రమైన సమస్య ఏమీ లేదని సమాచారం.

# కరువు భత్యం ఉద్యోగుల హక్కు




భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు పొందే కరువు భత్యం (డి.ఎ) ప్రభుత్వం దయతో ఇచ్చే సాయం కాదు. అది వారి శ్రమకు, సేవలకు,అలాగే జీవన వ్యయాల పెరుగుదలకు అనుగుణంగా కల్పించాల్సిన చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన హక్కు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వైద్య ఖర్చులు భరించలేనం తగా పెరిగాయి. గృహ,విద్య,రవాణా వ్యయాలు తీవ్రమయ్యాయి. అయితే, ఈ పెరిగిన భారానికి తగిన పరిహారమైన డి.ఎ మాత్రం ఇవ్వలేదు. ఇది సామాజిక న్యాయం, సంక్షేమ పాలన స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ”కరువు భత్యం ఉద్యోగుల హక్కు. దాన్ని నిరాకరించడం లేదా నిరవధికంగా వాయిదా వేయడం సమంజసం కాదు.” అని కోర్టు స్పష్టంగా పేర్కొన్నది. ఈ వ్యాఖ్యానంతో, డి.ఎ ను ఒక దానంగా కాకుండా చట్టబద్ధమైన హక్కుగా పరిగణించాల్సిందేనని న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందులను చూపుతూ ఉద్యోగుల హక్కులను కాలరాయలేవని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

ఉద్యోగులతో పోలిస్తే పెన్షనర్ల పరిస్థితి ఇంకా క్లిష్టమైనది. వారికి ఇతర ఆదాయ వనరులు ఉండవు. వయస్సు కారణంగా వైద్య అవసరాలు అధికంగా ఉంటాయి. కుటుంబ సభ్యులపై ఆధారపడే పరిస్థితులు పెరుగుతాయి. అటువంటి స్థితిలో డి.ఎ / డి.ఆర్ (డియర్‌నెస్ రిలీఫ్) నిలిపివేయడం అంటే వారిని ఆర్థికంగా అశక్తులను చేయడమే. పెన్షన్ అనేది దానం కాదు–అది ఉద్యోగ కాలంలో చేసిన సేవలకు ప్రతిఫలం. అందులో భాగమైన డి.ఆర్ ను నిలిపివేయడం మానవ హక్కుల ఉల్లంఘనకు సమానం.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు కూడా పౌరులే. అందువల్ల ప్రభుత్వాల బాధ్యత ఏమిటంటే డి.ఎ బకాయిలను పూర్తిగా, వెంటనే చెల్లించాలి. ఆలస్యానికి తగిన వడ్డీతో సహా పరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో డి.ఎ ఫ్రీజ్ వంటి నిర్ణయాలు తీసుకోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలి.

అభివృద్ధి పేరుతో, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలు, ఆ అభివృద్ధిని మోసుకొచ్చిన ఉద్యోగుల హక్కులను విస్మరించడం ఘోర అన్యాయం. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలు చేస్తున్నాయి. వారి డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి. డి.ఎ బకాయిలను వెంటనే చెల్లించాలి. పి.ఆర్.సి ల అమలులో డి.ఎ ను సముచితంగా విలీనం చేయాలి. పెన్షనర్లకు సమాన న్యాయం కల్పించాలి. ప్రభుత్వాలు ఇకనైనా న్యాయస్థానాల తీర్పులను గౌరవించాలి. ఉద్యోగులు, పెన్షనర్ల విశ్వాసాన్ని నిలబెట్టాలి.

# సెక్స్ కోసం ప్రత్యేక దీవి

## ఎఫ్ స్టీన్ మాములోడు కాదు

న్యూయార్క్ : కొద్దిరోజులుగా అంతర్జాతీయ మీడియాలో ఎఫ్ స్టీన్ గురించి విపరీతమైన చర్చ నడుస్తోంది.. అతడికి సంబంధించిన ఏవో ఫైల్స్ తెర పైకి వచ్చాయని.. వారంతా కూడా సమాజంలో పేరుపొందిన వ్యక్తులని.. వ్యక్తిగత భోగాల కోసం.. పద్ధతిలేని సుఖాల కోసం వారంతా అక్కడికి వచ్చేవారని.. ఎఫ్ స్టీన్ వారికోసం ఆ దీవిని అలా ఏర్పాటు చేశాడని ఇప్పుడు సరికొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.అమెరికా దేశస్థుల వ్యవహారాలు ప్రపంచానికి కొత్త కాదు. అప్పట్లో బిల్ గేట్స్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మోనిక లెవెన్స్ తో సాగించిన వ్యవహారం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఆ తర్వాత అమెరికాలోని పేరుపొందిన వ్యక్తుల వ్యవహారాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడం మొదలైంది. ఇప్పుడు ఈ ఫైల్స్ ద్వారా అమెరికాలో పేరుపొందిన వ్యక్తుల చీకటి వ్యవహారాలు మరింతగా తెలుస్తున్నాయి.ఎఫ్ స్టీన్ భూమ్మీద లేకపోయినప్పటికీ.. అతడు సాగించిన వ్యవహారాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఎఫ్ స్టీన్ అనేవాడు ఒక బ్రోకర్. వాడి లక్ష్యం ప్రపంచంలో ఉన్న ఆగర్భ శ్రీమంతులకు స్వర్గసుఖాలను అందించడం.. దానిని అతడు వృత్తిగా మార్చుకున్నాడు. ఎఫ్ స్టీన్ కు సెయింట్ జేమ్స్ అనే ఒక సొంత దీవి ఉండేది. దీనికి ఎపి స్టయిన్, పీడో ఫైల్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పీడో ఫైల్ అంటే.. కౌమార బాలికల పై ఉండే ఆకర్షణ కలిగి ఉండే ఒక రకమైన సైకో లక్షణం. ఎఫ్ స్టీన్ బ్రోకర్ పని చేసి భారీగా కూడపెట్టాడు. ఇతడికి బోయింగ్ 727 అనే సొంత విమానం ఉండేది. దీనికి అతడు లోలిటా ఎక్స్ ప్రెస్ అనే పేరు కూడా ఉండేది. లోలిటా అంటే కామంత కళ్ళు మూసుకుపోయిన ఒక మృగాడి వాంఛలు తీర్చే కౌమార బాలిక అని అర్థం.ఎఫ్ స్టీన్ కు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉండేవి. ప్రపంచ కుబేరులతో సాన్నిహిత్యం ఉండేది. వారికోసం అనేక ప్రాంతాలలో ఉన్న కౌమార బాలికలను ఎఫ్ స్టీన్ అక్కడికి తీసుకొచ్చేవాడు. వారంతా కూడా పేద కుటుంబాలకు చెందిన వారే.లోలిటా విమానంలో ప్రపంచ కుబేరులను అక్కడికి తీసుకెళ్లి.. కౌమార బాలికలతో దారుణమైన పనులు చేసి వచ్చేవారు. ఎఫ్ స్టీన్ కు ఉన్న పరిచయాల ద్వారా అనేకమంది అమ్మాయిలను ఇక్కడికి తీసుకొచ్చేవాడు. తద్వారా దీవిని ఒక భోగం వేళ గా మార్చేశాడు. ఈ బ్రోకర్ పని ద్వారా వచ్చిన డబ్బుతో అతడు అత్యంత విలాసవంతమైన జీవితం గడిపాడు. తర్వాత 2019లో అరెస్టు అయ్యాడు. జైల్లోనే అతడు కన్నుమూశాడు. కొందరేమో ఆత్మహత్య అని.. ఇంకొందరేమో ఈ రహస్యాలు మొత్తం బయటికి వస్తాయని భయంతో పెద్ద వ్యక్తులు అతడిని అంతం చేసి ఉంటారని.. ఇలా రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఇక తాజాగా అమెరికా లోని జస్టిస్ విభాగం ఎఫ్ స్టీన్ ఫైల్స్ పేరుతో ఏకంగా 30 లక్షల డాక్యుమెంట్లను, 2000 పైగా వీడియోలను, 1,80,000 పైగా ఫోటోలను బయటపెట్టింది. అందులో బిల్ గేట్స్ కొంతమంది రష్యన్ కౌమార బాలికలతో వ్యవహారాలు సాగించాడని.. అందువల్లే ఆయనకు సుఖ రోగాలు కూడా వచ్చాయని ఆరోపణలు వినిపించాయి. అతడు తీరు నచ్చక మెలిందా విడాకులు కూడా ఇచ్చిందని ప్రచారం కూడా ఉంది.ఎఫ్ స్టీన్ బాగోతం బయటపడిన తర్వాత ప్రసిద్ధ మనుషుల వెనుక ఉన్న నీలి వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత వాటికి ఖండనలు కూడా వచ్చాయి. సాధారణంగా మనం ఒకరిని ఆదర్శంగా తీసుకుంటే.. వారి మేధస్సును చూసి పొంగిపోతుంటాం. వారు సంపాదించిన డబ్బు చూసి ఆశ్చర్యపోతుంటాం. కానీ ఆ పెద్ద వ్యక్తుల ముసుగులు తీసి అసలు రూపాలు చూపిస్తుంటే ఆందోళన చెందుతాం. ఎఫ్ స్టీన్ ఫైల్స్ వ్యవహారంలో బిల్ గేట్స్, ఇతర వ్యక్తుల అసలు రూపాలు వెలుగులోకి వచ్చాయి.ఎఫ్ స్టీన్ దీవి గురించి తెలిసిన తర్వాత.. ఇంకా అనేక విషయాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. పేద బాలికలను ఇక్కడికి తీసుకొచ్చేవారు. వారిని లోలిటా విమానంలో తిప్పేవారు. మసాజ్ థెరపీ ద్వారా బాలికలకు మాయమాటలు చెప్పేవారు. ఒక్కసారిగా వారిని ఈ కూపంలోకి లాగేవారు. ఇందులోకి వచ్చిన తర్వాత ఆ అమ్మాయిలకు బయటకు వెళ్లే అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు అమెరికా ప్రభుత్వం విడుదల చేస్తున్న ఫైల్స్ కేవలం ఫోటోలు ? వీడియోలు మాత్రమే కాదు.. ఆ బాలికల మౌన రోదన..

# ప్రాణాంతకంగా రక్తహీనత!

## చిన్నారుల్లో 67%, మహిళల్లో 57 % ఎనీమియా ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 తాజా డేటాలో వెల్లడి



న్యూఢిల్లీ: మనదేశంలో ఐదేళ్లలోపు చిన్నారులు, మహిళల్లో రక్తహీనత ప్రాణాంతకంగా మారుతోంది. పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపం వల్లే రక్తహీనత ఏర్పడుతోందని, ఈ సవాలును తక్షణమే పరిష్కరించా లని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్–5) తాజా డేటా చెబుతోంది. ఐదు సంవత్సరాల వయసు కలిగిన ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఇద్దరు... అంటే 67.1శాతంమందిరక్త హీనతతో బాధపడు తున్నారని ఆ డేటా తెలిపింది. శిశువులకు జన్మనిచ్చే వయసున్న (15–49 సంవత్సరాలు) మహిళల్లో 57 శాతం మందిని కూడా ఇదే సమస్య వేధిస్తోంది. గర్భిణుల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వారిలో సగానికి పైగా మహిళలు రక్తహీనతతో బాధపడుతు న్నారు. దీనివల్లతల్లులకేకాదు... పుట్టబోయే బిడ్డలకుకూడా ప్రమాదమే.

గర్భిణుల్లో ఇన్ఫెక్షన్లు, అలసట: రక్తహీనత (అనేమియా) సమస్య ఉన్న గర్భిణులు తరచూ ఇన్ఫెక్షన్లు, అలసటకు గురవుతున్నారు. అనేక ప్రమాదకరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నారుల శరీరం వేగంగా, మెదడు చురుకుగా అభివృద్ధి చెందాల్సిన తరుణంలో రక్తహీనత కలిగితే వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు అధికమవుతాయి. వారిలో వృద్ధి కుంటుపడుతుంది. చదువు కూడా నెమ్మదిస్తుంది. తల్లుల విషయానికి వస్తే కనిపించని ఆకలి సమస్య వారి శక్తిని నిర్వీర్యం చేస్తుంది. వారిలో ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోతుంది. కుటుంబాల బాగోగులను సరిగా చూసుకోలేరు. సమస్యను సకాలంలో పరిష్కరించలేకపోతే అది తరతరాలుగా వెంటాడుతూనే ఉంటుంది.

రక్తహీనతకు కారణం శరీరంలో ఇనుము (ఐరన్) లోపించడమే. ఇది కేవలం ఆహార సమస్య మాత్రమే కాదు. పేదరికం, ఆహార అభద్రత, తరచుగా ఇన్ఫెక్షన్లకు గురి కావడం, పరాన్నజీవుల దాడి, మాతా శిశు ఆరోగ్య సేవలు సరిగా అందుబాటులో లేకపోవడం వంటివి ప్రధాన కారణంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో ఐరన్ లోపంపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. సమస్యను గుర్తించిన తర్వాత, అది ప్రమాదకరంగా పరిణమించిన తర్వాత, శాశ్వత ప్రభావాన్ని చూపిన తర్వాత చికిత్స కోసం పరుగులు పెడుతున్న పరిస్థితి ఉంది.

గత పదేళ్లలో మహిళల్లో రక్తహీనత 4 శాతం పెరుగుదల: ఎన్ఎఫ్‌హెచ్ఎస్–5 డేటా ప్రకారం పిల్లల్ని కనే వయసున్న మహిళల్లో రక్తహీనత సమస్య గత పదేళ్లలో నాలుగు శాతం పెరిగింది. సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం 2019లో ఎనీమియా ముక్త్ భారత్ (ఎఎంబి) పేరిట ఓ కార్యక్రమాన్ని చేపట్టినా... ఈ సమస్య తగ్గకపోగా, పెరగడం గమనార్హం. మాతా శిశువులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ద్వారా సమస్యను చాలావరకూ పరిష్కరించవచ్చు. బియ్యం, గోధుమ పిండి, వంట నూనె, పాలు, ఉప్పు వంటి పదార్థాలకు అత్యవసర విటమిన్లు, ఖనిజాలు కలిపితే అదే బలవర్ధకమైన ఆహారం అవుతుంది. ఐరన్, బలవర్ధక ఆహారం శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతాయి. రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తాయి. గర్భిణుల్లో తీవ్రమైన రక్తహీనతను నివారిస్తాయి. ప్రసవ సమయంలో ఇబ్బంది లేకుండా చేస్తాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్ల సరఫరాను పెంచితే సమస్యకు కొంతమేర చెక్ చెప్పవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మాతా శిశువులకు అవసరమైన ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేయడం, రక్తహీనతకు కారణాలేమిటనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడితేనే ఈ సమస్యను ఎదుర్కోగలుగుతామని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు 1.5 లక్షల క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్

హైదరాబాద్: రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానినరేంద్ర మోదీ ‘పీఎం రాహత్’ పథకానికి ఆమోదం తెలిపారు. ఈ పథకం కింద రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి 7 రోజుల పాటు గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందుతుంది.రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకారం, దేశంలోని ఏ కేటగిరీ రహదారిపై ప్రమాదం జరిగినా, అర్హులైన ప్రతి బాధితుడికి పథకం వర్తిస్తుంది. అంటే జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు లేదా గ్రామీణ రోడ్లు – ఇలా ఏ ప్రాంతంలో ప్రమాదం జరిగినా బాధితులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవచ్చు. పీఎం రాహత్ పథకం కింద ఎవరికైనా సరే ప్రమాదం బాధితులకు నిర్ణీత మొత్తం వరకు ఉచిత చికిత్స అందుతుంది. అయితే పథకం రూల్స్ ఇక్కడ తెలుసుకోండి. పీఎం రాహత్ పథకానికి సంబంధించిన రూల్స్ పీఎం రాహత్ పథకం కింద, ప్రమాదం జరిగిన రోజు నుండి 7 రోజుల వరకు ఒక్కో వ్యక్తికి 1.5 లక్షల రూపాయల వరకు అయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ చెల్లింపు నేరుగా మోటారు వాహనాల ప్రమాద నిధి) నుండి ఆసుపత్రికి వెళ్తుంది. ఈ పథకం కింద ప్రాణాపాయం లేని కేసుల్లో గరిష్టంగా 24 గంటల వరకు, తీవ్రమైన కేసుల్లో 48 గంటల వరకు ‘స్టెబిలైజేషన్’ చికిత్స అందించనున్నారు. ఆ తర్వాత కూడా 7 రోజుల వ్యవధిలోపు క్యాష్‌లెస్ చికిత్స అందుకోవచ్చు. ఈ ప్రక్రియ అంతా ఇంటిగ్రేటెడ్ డిజిటల్ సిస్టమ్ ద్వారా జరుగుతుంది. దీనికి పోలీసు ధృవీకరణ అవసరం అవుతుంది. సాధారణ కేసుల్లో 24 గంటల లోపు, తీవ్రమైన కేసుల్లో 48 గంటల లోపు పోలీసుల నిర్ధారణ జరగాలి. తద్వారా చికిత్స అందించడంలో ఎటువంటి ఆటంకం కలగకుండా పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతుంది. గోల్డెన్ అవర్‌లో చికిత్సపై ప్రాధాన్యతరోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకారం, దేశంలో ప్రతి ఏటా వేల సంఖ్యలో ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. అందులో చాలా మంది సకాలంలో చికిత్స అందకపోవడం వల్లే చనిపోతున్నారు. ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్) లోపు గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చగలిగితే సుమారు 50 శాతం మరణాలను నివారించవచ్చని పరిశోధనల్లో తేలింది. ఈలక్ష్యంతోనే 112 హెల్ప్‌లైన్ ను ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్‌తో అనుసంధానం చేశారు. రోడ్డు ప్రమాద బాధితులు, బాటసారులు లేదా అక్కడ ఉన్న ఎవరైనా సరే 112 నెంబర్‌కు డయల్ చేసి సమీపంలోని ఆసుపత్రి వివరాలను తెలుసుకోవచ్చు. బాధితుల కోసం అంబులెన్స్ సహాయం కోరవచ్చు.ఏడు రోజుల గడువు ముగిసిన తర్వాత కూడా బాధితుడి పరిస్థితి విషమంగా ఉంటే, మెరుగైన చికిత్సను వారి వ్యక్తిగత భీమా11దా ఇతర ప్రభుత్వ పథకాల (ఆయుష్మాన్ భారత్ వంటివి) కిందకు మార్చుకునే వీలుంది. పీఎం రాహత్ పథకం అమలులో నేషనల్ హెల్త్ అథారిటీ (ఔఉం) కీలక పాత్ర పోషిస్తుంది.

# పాఠాలు చెప్పే మాస్టారి ప్రాణాలు కాపాడారు...



పిల్లలకి చదువుతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించడం చాలా ముఖ్యం. చదవడం, రాయడం, మాట్లాడడమే కాదు, ఆరోగ్యం, ఆహారం పట్ల కూడా వారికి శ్రద్ధ పెంచాలి. ప్రభుత్వ బడి, ప్రైవేటు స్కూలు అన్న తేడా లేకుండా ప్రతి స్కూల్లో వివిధ అంశాలపై అవగాహన తరగతులు నిర్వహించాలి. అలా చేయడం వల్ల విద్యార్థులు తమ కళ్ల ముందు ఉన్న సమస్యని చూసి భయపడరు. దాన్ని ఎదుర్కొనేందుకు ముందుకు వస్తారు. ఒక్కోసారి వారు చేసే ప్రయత్నాలు అద్భుతాలు సృష్టిస్తాయి. ఇటీవల నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం గండిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉదంతం ఈ విషయాన్ని ప్రతిబింబిస్తోంది. ఆ స్కూల్లో పదో తరగతి చదివే వెంకట్ సిద్ధార్థ్ తన తెలుగు టీచర్ మాలకొండరెడ్డి ఉన్నట్లుండి అస్వస్థతకి గురైతే బెంబేలు పడిపోలేదు. టీచర్ల సాయంతో మాస్టారుకి అవసరమైన సిపిఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టాడు. ఈ సమయస్ఫూర్తే నేటి పిల్లలకి కావాలి.

ప్రార్థనా సమయంలో పిల్లలందరూ అసెంబ్లీ చేస్తున్నప్పుడు ఈ సంఘటన జరిగింది. విధుల్లో ఉన్న 61 ఏళ్ల మాలకొండరెడ్డి మాస్టారు అసెంబ్లీ పూర్తవుతుండగా కుప్పకూలిపోయారు. ఒళ్లంతా చెమటలు పట్టాయి. స్పృహతప్పిపోయారు. ఎవరు పిలిచినా పలకడం లేదు. ఆ సమయంలోనే తోటి ఉపాధ్యాయులు చాకచక్యంగా మాస్టారుని గాలి, వెలుతురు వచ్చే ప్రదేశానికి తీసుకెళ్లారు. చేతులు, కాళ్లు రుద్దుతూ, ముఖంపై నీళ్లు చల్లుతూ మాస్టారుని పిలుస్తూ సపర్యలు చేశారు. అయినా ఆయనలో చలనం లేదు. సిపిఆర్ చేసి మాస్టారు ప్రాణాలు కాపాడాలని ఆ ప్రయత్నం కూడా చేశారు. నిమిషాలు గడుస్తున్నాయి. మాస్టార్లు ఆశ వదలకుండా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అప్పుడు అక్కడే ఉన్న పదో తరగతి చదువుతున్న సిద్ధార్థ్ కూడా ముందుకు వచ్చాడు. మాస్టార్లతో పాటు తను కూడా సిపిఆర్ చేశాడు. ఈసారి మాలకొండరెడ్డిలో చలనం వచ్చింది. ఆయన తేరుకున్నారు. ఆ రోజు జరిగిన సంగతిని, సిద్ధార్థ్ చొరవని ప్రిన్సిపాల్ ఆర్ రవీంద్ర ఇలా చెప్పారు.

‘మాలకొండరెడ్డి మాస్టారు వచ్చే ఏడాది రిటైర్ అవుతున్నారు. ఆయనకి ఇది వరకే గుండె ఆపరేషన్ జరిగింది. ఆ రోజు అసెంబ్లీలో పడిపోవడంతో మాకు కాళ్లు చేతులు ఆడలేదు. చాలా భయమేసింది. స్టాఫ్‌లో కొంతమంది టీచర్లు మాస్టారుకి స్పృహ తెప్పించాలని చాలా ప్రయత్నాలు చేశారు. ఈలోపు నేను అంబులెన్స్‌కి ఫోన్ చేశాను. అది వచ్చే లోపు ప్రయత్నం చేద్దాం అని అవగాహన ఉన్న ఉపా ధ్యాయులు సిపిఆర్ చేశారు.

వారితో పాటు సిద్ధార్థ్ కూడా ముందుకు వచ్చాడు. చిన్న వయసువాడైనా తను చూపిన చొరవ ఎంతోమంది విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతోంది. మాస్టారు కోలుకున్న తరువాతవాళ్ల అబ్బాయి వచ్చిప్రత్యేకంగా సిద్ధార్థ్‌కి కృతజ్ఞతలు చెప్పారు. చదువులో ఎప్పుడూ చురుకుగా ఉండే సిద్ధార్థ్, ఆపద సమయంలో ఇంత చాకచక్యంగా స్పందిస్తాడని మేం ఊహించలేదు. ఈ ఉదంతం పిల్లలకి చదువుతో పాటు వివిధ జీవన నైపుణ్యాలు నేర్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని చెబుతోంది’ అని రవీంద్ర వివరించారు.

సిద్ధార్థ్ కూడా దీనిపై మాట్లాడాడు. ‘ఆ రోజు మాస్టారు ఉన్నట్లుండి పడిపోయారు. మిగతా టీచర్లు ఆయనకి సపర్యలు చేస్తున్నారు. సిపిఆర్ చేసేటప్పుడు నేను కూడా చేస్తానని వెళ్లాను. నాకు దానిపై అవగాహన ఉంది. గతంలో మా స్కూల్లో మెడికల్ క్యాంపు పెట్టినప్పుడు సిపిఆర్ ఎలా చేయాలో నేర్పించారు. మా నానమ్మకి గుండెజబ్బు ఉండేది.

కాబట్టి దాని విలువ నాకు తెలుసు. పిల్లలందరికీ మాస్టార్లు అంటే చాలా ఇష్టం. పాఠాలు చెప్పే మాస్టారి ప్రాణాలు కాపాడానని అందరూ అంటున్నారు. మెచ్చుకుంటున్నారు. కానీ ఆ సమయంలో అలా ప్రవర్తించడం నా కర్తవ్యం. మా టీచర్లు కూడా నన్ను ప్రోత్సహించారు. ఈ గౌరవం నా ఒక్కడిదే కాదు,వారిది కూడా’అంటున్న సిద్ధార్థ్ లాంటి చురుకైన, తెలివైన పిల్లలని ప్రతి స్కూల్లో తయారుచేయాలి. కుటుం బం, పాఠశాల పరిస్థితులు పిల్లలకి ఆ వాతావరణం కల్పించాలి.

డాక్టర్లు చెప్పిన విలువైన మాట: మాలకొండరెడ్డి తేరుకునేటప్పటికి అంబులెన్స్ వచ్చింది. వాళ్లు ఉదయగిరి హాస్పటల్‌కి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక నివేదికలో ఆయనకి వచ్చింది గుండెపోటు అని చెప్పారు. అయితే మెరుగైన వైద్యం కోసం మాలకొండరెడ్డిని నెల్లూరు హాస్పటల్లో చేర్పించారు.

అక్కడ అన్ని వైద్యపరీక్షలు పూర్తిచేశాక ఆశ్చర్యపరిచే ఒక విషయం డాక్టర్లు చెప్పారు. ప్రిన్సిపాల్ రవీంద్ర చెప్పిన వివరాల ప్రకారం ‘మాలకొండరెడ్డికి వచ్చింది హార్ట్ స్ట్రోక్ కాదు. అది బ్రెయిన్ స్ట్రోక్. సాధారణంగా అలాంటి పరిస్థితుల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడి పరిస్థితి ప్రమాదంగా తయారవుతుంది.

కానీ సకాలంలో ఆయనకి సిపిఆర్ వంటి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం నుండి కాపాడారు’ అని డాక్టర్లు చెప్పినట్లు రవీంద్ర వివరించారు. ఈ విషయంలో సమయస్ఫూర్తితో ప్రవర్తించిన స్కూలు సిబ్బంది, మాస్టర్ సిద్ధార్థ్‌ని తప్పక మెచ్చుకుతీరాలి.

# విశాఖ మెట్రోకు గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభవార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తు న్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవ సరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రానికి ప్రతిపాదన లు కూడా పంపింది. తాజాగా చంద్రబాబు పర్యటన నేపథ్యంలో విశాఖ ప్రాజెక్టుకు ఆమోదం లభించడంతో త్వరలోనే పనులు ముందుకు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ మెట్రో ప్రతిపాదనపై కూడా త్వరలో స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తు న్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ప్రయోజనాలపై చర్చించారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై కేంద్ర హోంమ ంత్రి అమిత్ షాతోఏపీ సీఎంచంద్రబాబు చర్చించారు. ఏపీకి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల్లో పురోగతి, కేంద్రం సహకా రంపై కేంద్ర మంత్రులో చంద్రబాబు వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో అమిత్ షాతో భేటీలో భాగంగా ఇదివరకే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కేంద్రం నిర్ణయించగా.. అమరావతికి చట్టబద్ధతకు సంబంధించిన అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం. పార్లమె ంట్ బడ్జెట్ రెండో దశ సమావేశాల్లో రాష్ట్రానికి కీలకమైన ఈ బిల్లుపెట్టాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలు స్తోంది. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ఉదయం భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు, ఆర్థిక సాయంపై విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా చర్చించారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు అధికారులు ఉన్నారు.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి స్టాప్ వర్క్ ఆర్డర్ శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలని, ఈ ఆర్డర్ కారణంగా ప్రాజెక్టు అమలులో అవరోధాలు ఏర్పడుతున్నాయని చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు కారణంగా పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు ఫేజ్?ఎకి ఆర్థిక సహాయం అందించాలి... ఫేజ్?ఎలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాలని చంద్రబాబు తెలిపారు. వీటికి అదనంగా దాదాపు రూ.32,000 కోట్ల నిధులు అవసరం అన్నారు. గోదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో పోలవరం? నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు ప్రతిపాదన లు చేశారు. ఇది తాగునీరు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టు అని చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు అనుమ తులు మంజూరు చేసి, సాంకేతిక, ఆర్థిక సాయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ– ఒడిశా మధ్య వంశధార నీటి వివాదాన్ని పరిష్కరిం చాలని చంద్రబాబు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదిక గెజిట్‌లో ప్రచురించాలని, ట్రిబ్యునల్ నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించి, వంశధారపై నిర్మించే నేరడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డం కులు లేకుండా చేయాలని కోరారు.గోదావరి జలాల పంపకంపై ఏపీ– తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. నదీ జలాల పంపకం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి. ఎగువ కృష్ణాపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన చర్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని కేంద్ర మంత్రికి తెలిపారు.

# అమెరికా ఒత్తిడికి భారత్ తలొగ్గిందా!



భారత్–అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందంతో భారత్‌పై అమెరికా టారిఫ్‌లు 18 శాతానికి తగ్గాయి. ఇక అదే సమయంలో అమెరికా భారత్‌పై మరో ఒత్తిడి పెంచింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు తగ్గించాలని ఆదేశించింది. భారత్‌తో సంబంధం లేకుండానే డొనాల్డ్ ట్రంప్.. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లు తగ్గిస్తోందని ప్రకటించారు. అయితే దీనిపై భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. మంత్రి పీయూష్ గోయల్ మాత్రం రష్యా ఆయిల్ కొనుగోలు ట్రేడ్‌లో భాగం కాదని ప్రకటించారు.భారత్–అమెరికా మధ్య ఇటీవల మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. దానికి ముందు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% టారిఫ్‌లను 18%కి తగ్గించారు. వాణిజ్య ఒప్పందం తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. భారత్ రష్యా ఆయిల్ కొనుగోలు తగ్గించి అమెరికా, వెనెజువెలా నుంచి కొంటుం దని ప్రకటించారు. దీనిపై భారత్ అధికారికంగా స్పందించక పోయినా, గణాంకాలు మార్పును నిర్ధారిస్తున్నాయి. పుతిన్ దీన్ని భారత నిర్ణయంగా గుర్తించారు.2025 డిసెంబర్‌లో రష్యా నుంచి 2.7 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ దిగుమతి చేసుకుంది. నవంబర్‌లోని 3.8 బిలియన్ డాలర్ల విలువైన ఆయిల్ కొనుగోలు చేసింది. అంటే నెల రోజుల్లో ఆయిల్ దిగుమతి 27% తగ్గించింది. మొత్తం భారత ఆయిల్ దిగుమతిలో రష్యా వాటా 34% నుంచి 24.9%కి పడిపోయింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 15% కొనుగోలు తగ్గింది. 38 నెలలుగా రష్యా నుంచి జరుగుతున్న కొనుగోలులు ఇదే తక్కువ.అమెరికా నుంచి 2025 డిసెంబర్ దిగుమతులు 2024తో పోలిస్తే 31% పెరిగాయి. రష్యా నుంచి 15 శాతం తగ్గితే.. అమెరికా నుంచి దిగుమతి రెట్టింపైంది. వెనె జువెలా కూడా ప్రధానంగా చేరుతోంది. ఇది ట్రంప్ వాగ్దానాలకు సమానంగా ఉంది, కానీ ఆర్థిక లాభాలు ప్రశ్నార్థకం.రష్యా ఆయిల్ రవాణా ఖర్చు అమెరికా ఆయిల్ షిప్పింగ్ చార్జీలతో పోలిస్తే సగం ఉంటుంది. రష్యా నుంచి మనం రూపాయిల్లో కొనుగోలు (పెట్రో రూపీ ఇన్వెస్ట్‌మెంట్) చేశాం. ఆ రూపాయలను కూడా రష్యా భారత్‌లోనే ఇన్వెస్ట్ చేసింది. అమెరికా నుంచి డాలర్లలోనే లావాదే వీలు జరుపుతున్నాం. ఇక అమెరికా నుంచి రవాణాకు భారత్ బ్యారెల్‌కు 4 నుంచి 5 డాలర్లు అదనంగా చెల్లించాలి. వెనెజువెలా ఆయిల్ కొటే బ్యారెల్‌కు 10 డాలర్లు అదనంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. రష్యా ఆయిల్ తక్కువగా వస్తున్నా.. అమెరికా ఒత్తిడి కారణంగానే మోదీ రష్యా ఆయిల్ తగ్గించి అమెరికా ఆయిల్ పెంచినట్లు చర్చ జరుగుతోంది.ఆయిల్ తగ్గుదల అమెరికా ఒత్తిడికి సూచన. తదుపరి రష్యా ఆయుధాలపై ఆంక్షలు, అమెరికా సామగ్రిని కొనుగోలు డిమాండ్ రావచ్చు. ఇది భారత విదేశాంగ వ్యూహాన్ని పరీక్షిస్తుంది.ఇదిలా ఉంటే భారత్‌కు రష్యా ఆయిల్ దిగుమతి తగ్గింది. 2024 డిసెంబర్‌తో పోల్చితే 2025లో 15% తగ్గుదల నమోదైంది. నవంబర్‌డిసెంబర్ మధ్య 27% తగ్గుదల.నమోదైంది. ఇక ఇదే సమయంలో అమెరికా దిగుమతులు 31% పెరిగాయి. దీంతో భారత్ అమెరికా ఒత్తిడికి తలొగ్గుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.రష్యా, ఇరాన్ నుంచి బ్యారెల్ ఆయిల్ రవాణాకు షిప్పింగ్ చార్జి ఒక డాలర్ ఖర్చు అయ్యేది. అమెరికా, వెనెజువెలా నుంచి రవాణ చేయడానికి 3 నుంచి 5 డాలర్లవరకు కర్చు చేయాల్సి వస్తుంది. దీంతో భారత్‌పై రవాణా భారం మూడు రెట్లు పెరు గుతుంది. ఇక రష్యా, ఇరాన్ నుంచి భారత్ రూపాయల్లోనే ఆయిల్ కొనుగోలు చేస్తోంది. అమెరికా నుంచి కొనాలంటే డాలర్లలో కొనాలి. రష్యా రూపాయలను భారత్‌లోనే పెట్టుబడి పెట్టేలా రిజర్వు బ్యాంకు అవకాశం కల్పించింది. దీంతో మన దేశంలో పెట్టుబడులు పెరిగాయి. డాలర్‌లో కొనుగోళ్లు రూపాయి విలువపై ఒత్తిడి పెంచుతాయి. రష్యా వ్యవస్థ ఉపాధి అవకాశాలు, ఆర్థిక ప్రవాహాన్ని పెంచుతుంది. అమెరికా మార్పు దీర్ఘకాలిక ఖర్చులు పెంచి, ఆర్థిక సమతుల్యాన్ని భంగపరుస్తుంది.ఆయిల్ మార్పు భవిష్యత్ ఆయుధ కొనుగోళ్లలో అమెరికా ఒత్తిడికి దారితీస్తుందని నిపుణులు హెచ్చ రిస్తున్నారు. ఇరాన్ ఆంక్షల్లా రష్యా మార్పు భారత వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని పరిమితంచేస్తుంది.

చైనా,యూరప్‌కొనుగోళ్లు కొనసాగు తుంటే భారత్ పై మాత్రమే అమెరికాఒత్తిడి చేయడం గమనార్హం. స్వాతంత్ర్య నిర్ణయాలు ఆర్థిక ఒత్తిడికి గురవకూడదు.రష్యా ఆధారం తగ్గడం ధరల పెరుగుదలకు దారితీస్తుంది. ఆత్మనిర్భర్ ఎనర్జీ, వైవిధ్య మైన మూలాలు అవసరం. అమెరికాకు పూర్తి తలొగ్గడం దీర్ఘకాలిక ప్రమాదం. సమతుల్య వాణిజ్యం, ఆర్థిక స్వాతంత్ర్యం కీలకం.

# కొరియన్ లవ్ గేమ్.. ఢిల్లీలోనే 800 మంది మిస్సింగ్

న్యూఢిల్లీ, : ధ్రువ సినిమా చూశారా.. అందులో రామ్ చరణ్ శరీరంలో ఒక బగ్ ఉంటుంది. దాని ద్వారా అరవింద్ స్వామి రామ్ చరణ్ మా ట్లాడిన మాటలు మొత్తం వింటూ ఉంటాడు. అతడు చేసే పనులకు కౌంటర్ ఇస్తూ ఉంటాడు. రామ్ చరణ్ ను చాలా ఇబ్బంది పెడుతూ ఉంటాడు. అటువంటి బగ్ మన శరీరంలో ఒకటి ఉంటే.. అది కూడా ఒక ఫోన్ రూపంలో ఉంటే.. ఎలా ఉంటుంది.. చదువుతుంటే ఆందోళన కలుగుతుంది కదూ.. మనదేశంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఘజియాబాద్ నగరంలో ముగ్గురు సోదరీమణులు ఒకరి వెంట ఒకరు బలవంతంగా చనిపోయారు. దీని వెనుక భయంకరమైన కారణాలు ఉన్నాయి.రియన్ సినిమాలు అంటే చాలా ఇష్టం. కొరియన్ డ్రామాలు బాగుంటాయి. కొరియన్ సినిమాలలో నేపథ్య సంగీతం అద్భుతంగా ఉంటుంది. ప్రారంభం నుంచి చివరి వరకు కొరియన్ సినిమాల్లో డ్రామా.. ఉత్కంఠ.. ముని వేళ్ళ మీద నిలబెట్టే ఉద్వేగం ఇలా చాలా ఉంటాయి. అందువల్లే చాలామంది కొరియన్ సినిమాలను ఇష్టపడుతుంటారు.ప్రపంచానికి భిన్నంగా.. ఆలోచించడం కొరియన్ ప్రజలకు ఇష్టం. టెక్నాలజీతో వారు ఒక ఆట ఆడుకుంటారు. అయితే ఇతరుల భావోద్వేగాలను తమ గుప్పెట్లోకి తీసుకోవడం చాలా మంది కొరియన్ ప్రజలకు అలవాటు. దాన్ని ఒక ఆనందంగా వారు భావిస్తుంటారు. ప్రపంచం మొత్తం తమ చేతిలో ఉంది అని అనుకుంటారు. అందువల్లే కొరియన్ నిపుణులు కొంతమంది గేమ్స్ రూపొందించారు. ఈ గేమ్స్ కు సంబంధించిన ఏ వ్యవహారం కూడా అధికారికంగా బయటికి కనిపించదు. తయారీదారులు కూడా వారి వివరాలు బయటపెట్టరు. రకరకాల మాధ్యమాలలో తమ గేమ్స్ గురించి ప్రమోషన్ చేసుకుంటారు. ముఖ్యంగా యుక్త వయసు పిల్లల్ని లక్ష్యంగా చేసుకొని ఏదో ఒక రూపంలో వారికి దగ్గరవుతారు."నువ్వు స్మార్ట్ గా ఆలోచిస్తున్నావ్. నీ కళ్ళల్లో స్పార్క్ కనిపిస్తోంది. మీ అమ్మానాన్న పెట్టిన పేర్లతోనే నువ్వు ఉంటావా.. ఈ కొరియన్ పేరు ట్రై చెయ్.. అసలు నువ్వు స్కూల్ కి ఎందుకు వెళ్లాలి.. ఈరోజు కాలేజీకి ఎందుకు బంక్ కొట్టకూడదు.. నువ్వు ఒంటరిగా ఉంటూ జీవితాన్ని ఎందుకు ఆస్వాదించకూడదు.. ఈ నాలుగు గోడల మధ్యలోనే నువ్వు స్వేచ్ఛను ఎందుకు కోరుకోకూడదు.. కొత్త కొత్త టాస్క్ లు చేసేయ్. నీకు ప్రతిదీ ఉద్వేగంగా ఉంటుంది. చదువుకుంటే మహా అయితే ఉద్యోగం మాత్రమే చేస్తావు. ఒక కింద బానిసలాగా పనిచేయడం నీకు అవసరమా" ఇలా రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతుంటారు.టీనేజ్ పిల్లలలో భావోద్వేగాలు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో కొరియన్ గేమ్స్ నిర్వాహకులు యూత్ పిల్లలను రెచ్చగొడుతుంటారు. ఒకరకంగా వారిని తమ ఆధీనంలోకి తీసుకుంటారు. ప్రతిరోజు ఒక టాస్క్ ఇస్తూ ఉంటారు. ఆ టాస్క్ పూర్తి చేసిన తర్వాత నువ్వు ప్రపంచంలోనే ధీరుడువి.. నీలాంటి శక్తివంతుడు ఎవరూ లేరు.. ఈ ప్రపంచంతో నీకే సంబంధం.. నీకై నువ్వు ఒంటరిగా వచ్చావు కదా.. ఒంటరిగా వెళ్తే తప్పేంటి అన్నట్టుగా యువతలో లేనిపోని ఉద్వేగాలను నూరిపోస్తుంటారు.ఆ తర్వాత వారిని తమ ఆధీనంలోకి పూర్తిగా




తీసుకున్న తర్వాత.. ఈ ప్రపంచం తో నీకు సంబంధం లేదు.. నువ్విక వెళ్ళిపోవచ్చు.. ఈ టాస్క్ లో కనుక నువ్వు చనిపోతే విజేతవు.. అంటూ ఒక రకమైన ఉద్వేగాన్ని రుద్దుతారు. ఫలితంగా ఇదంతా నిజమే అని భ్రమపడి పిల్లలు.. కొరియన్ గేమ్స్ నిర్వాహకులు చెప్పినట్టుగా చేస్తుంటారు. చివరికి వారు తన ప్రాణాలను కూడా కోల్పోతుంటారఉ త్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ నగరంలో జరిగింది పైతరహా దారుణమే. అయితే ఇప్పటికీ ఈ విషయంలో ఇంకా కొన్ని తెలియని నిజాలు బయటికి రావాల్సి ఉంది. ఈ ఘటనలో ఆ ముగ్గురు పిల్లల తండ్రి చెబుతున్న మాటలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇంకా దర్యాప్తు సాగుతుంది కాబట్టి ఈ వ్యవహారంలో కొన్ని విషయాలను బయటకు చెప్పడం సాధ్యం కావడం లేదు.ఘజియాబాద్ ఘటన తర్వాత కొరియన్ గేమ్స్ పై చర్చ మొదలైంది. ముఖ్యంగా బ్లూ వేల్ గేమ్ ను బ్యాన్ చేయాలని డిమాండ్ కూడా వ్యక్తం అవుతుంది.

# సంపాదకీయం

## స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మోజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు.భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మోజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం.చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పత్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మోరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది. ఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం.యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉ పయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు.ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది. విపత్తు సమయంలో రిలీఫ్ పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి.భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మోరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మోదీ దీనికి సమర్థవంతమైన సమాధానం ఇచ్చారు. ఈశాన్యాన్ని గ్లోబల్ బౌద్ధ టూరిజం కేంద్రంగా మార్చి, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలతో భాగస్వామ్యం పెంచారు. రహదారుల అభివృద్ధి, పర్యాటక ఆహ్వానం ద్వారా ఆర్థిక ఉత్తేజనం, భద్రతా స్థిరత్వం సాధించారు.మోదీ చదరంగం ఈశాన్యాన్ని సమస్యా ప్రాంతం నుంచి అవకాశ కేంద్రంగా మార్చింది. టూరిజం ఆదాయం, ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు బలపడటం ద్వారా దేశ ఐక్యత బలపడింది. ఇది కేవలం ప్రాంతీయ మార్పు కాదు గ్లోబల్ డిప్లొమసీలో భారత్ ఆధిక్యానికి ముఖ్య రక్షణ.రఫెల్, సుఖోయ్‌వంటి భారీ విమానాలకు సరిపోతుంది. ఈ నిర్మిణం తో పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్‌తో యుద్ధం వస్తే ఇక్కడి నుంచే యుద్ధ విమానాలను పంపే అవకాశం కూడా ఉ ంటుంది. దీంతో శత్రుదేశాల్లో వణుకు మొదలైంది.



# అనేక వ్యాధులను తగ్గించే ఈ మొక్క..

## మన ఇంటి చుట్టూనే పెరుగుతుంది.. కనిపిస్తే వదలకండి..


మన వంట ఇంటి పోపు దినుసుల్లో వాము కూడా ఒకటి. ఇది ఎంతో సువాసనను కలిగి ఉంటుంది. దీన్ని కూరల్లో వేస్తే మంచి రుచి, వాసన వస్తాయి. అయితే కేవలం వాము గింజలు మాత్రమే కాదు, మనకు వాము ఆకులు కూడా లభిస్తాయి. ఈ మొక్క చాలా మంది ఇళ్లలో పెరుగుతూనే ఉంటుంది. కానీ దీన్ని వాము ఆకు మొక్క అనిఎవరూ గుర్తు పట్టి ఉండరు. ఈ మొక్క ఆకులను కూడా మనం పలు వ్యాధులను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు. వాము ఆకుల్లో అద్భుతమైన ఔషధగుణాలు ఉంటాయనిఆయుర్వేదం చెబుతోంది. దీంతో అనేకలాభాలు పొందవచ్చునివైద్యులు అంటున్నారు.

జీర్ణ సమస్యలకు..:వాము ఆకులను నేరుగా అలాగే నమిలి తినవచ్చు. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల్లో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. వాము ఆకులను తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. కొందరు ఆహారం అతిగా తింటారు. దీంతో బరువు పెరుగుతారు. అయితే ఈ సమస్య నుంచి బయట పడాలంటే వాము ఆకులను రోజూ నమిలి తింటుండాలి. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. వాము ఆకులను నమలడం వల్ల అతిగా తినడం అనే సమస్య తగ్గుతుంది. బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు ఈ ఆకులను తింటుంటే ఫలితం ఉంటుంది.

శ్వాసకోశ సమస్యలకు..: వాము ఆకులు దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని కరిగిస్తాయి. దీంతో ఊపిరితిత్తులకు గాలి సరిగ్గా లభిస్తుంది. శ్వాసనాశాలు క్లియర్ అవుతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి బయట పడవచ్చు.గొంతులో గరగర,నొప్పి, మంట ఉన్నవారు వాము ఆకులను నీటిలో వేసి మరిగించి తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఆస్తమా ఉన్నవారు ఈ నీళ్లను తాగుతుంటే సత్వరమే ఉపశమనం లభిస్తుంది. వాము ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ ఆకులను నోట్లో వేసుకుని నమిలి తింటుంటేనోట్లోని బ్యాక్టీరియా నశిస్తుంది.దీంతోనోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోటి సమస్యలు కూడా తగ్గుతాయి. నోట్లోని పుండ్లు నయమవుతాయి.

ఆర్థరైటిస్‌నొప్పులకు..:వాయు ఆకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. వాము ఆకులను మొటిమలను తగ్గించేందుకు కూడా ఉపయోగించవచ్చు. ఈ ఆకులను మెత్తని పేస్టులాచేసి ముఖానికి రాస్తుంటే ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు,మచ్చలు పోతాయి. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాల సంరక్షణకు కూడా ఈ ఆకులను ఉపయోగించవచ్చు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు శిరోజాలను సంరక్షిస్తాయి. చుండ్రు, దురద వంటి సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు ఒత్తుగా, దృఢంగాపెరిగేలా చేస్తాయి.వాము ఆకుల్లోయాంటీ ఆక్సిడెం ట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్ల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా వాము ఆకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# మంచినిద్రతో మేధాశక్తి



రాత్రిళ్లు తొందరగా, ఎక్కువసేపు పడుకొంటే టీనేజీ వయసువాళ్ల మెదడు పదునెక్కుతుందట. కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు ఈ విషయాన్ని కనుక్కొన్నారు. త్వరగా పడుకొని, ఎక్కువసేపు నిద్రించిన వాళ్లతో పోలిస్తే మిగిలిన వాళ్లు.. లెక్కలు చేయడం, పదజాలం, చదవడం లాంటి మేధాశక్తికి సంబంధించిన పరీక్షల్లో చాలా వెనకబడ్డారని ఈ పరిశోధనలో తేలింది. "నిద్రించే సమయంలో మనం జ్ఞాపకాలను సంఘటితం చేసుకుంటాం కాబట్టి, నిద్ర మనమెదడు సామర్థ్యాన్ని పెంచుతుంది" అని ఈ అధ్యయన బృంద నాయకుడు బార్బరా సహాకియాన్ వెల్లడించారు. కాబట్టి, పిల్లల నిద్రించే వేళలు, నిద్రలో నాణ్యత విషయంలో పెద్దలు తగినంత శ్రద్ధ తీసుకోవాలి. అప్పుడే వాళ్లు జీవితంలో రాణిస్తారు.

## చారి ట్రబల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే సహాయం

కొడిమ్యాల: చొప్పదండి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం చారి ట్రబల్ ట్రస్ట్ ద్వారా పేదరికం ఉన్నవారిని ఆదుకుంటూ అభిమానాన్ని చూరగొంటున్నారు. రూపదేవి చారి ట్రబల్ ట్రస్ట్ పేరుతో చొప్పదండి నియోజక వర్గంలో ఎక్కడ ఆపద వచ్చిన వారి దగ్గరికి వెళ్లి ఆదు కుంటున్నారు. ఎవరుఫోన్ చేసిన స్పందిస్తున్నారు. సమస్యల పై దృష్టిపెడుతూ నియోజక వర్గం అంతా సభలు సమావేశాల్లో పాల్గొంటూ చురుకుగా పనిచేస్తున్నారు. అధికారులులతో పారదర్శకంగా పనులు చేయిస్తున్నారు.గతంలోనే రాజీవ్ యువ వికాస్ ధరఖాస్తులు పార దర్శకంగా పనిచెయ్యాలని అధికారులుకు సూచించారు. కొండగట్టు ఏర్పాట్లను పరి శీలించి చిన్న హనుమాన్, పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఏర్పాట్లను పరి శీలించి విజయం సాదించారు. వరికోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు సహాయం అందిస్తూ తన మార్క్ చూపిస్తున్నారు.

## మీ ఇంటి చుట్టు పక్కల మర్రి చెట్టు ఉందా..


# అందులోని ప్రతి భాగమూ ఉపయోగకరమే..!

పూర్వ కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఏదో ఒక భారీవృక్షం కనిపిస్తూనే ఉండేది. ముఖ్యంగా మర్రి చెట్లు మనకు ఎక్కువగా కనిపించేవి. కానీ ఇప్పుడు వాటి సంఖ్య బాగా తగ్గిపోయింది. చూద్దామంటే అసలు ఈ చెట్లు కనిపించడం లేదు. అయితే మర్రి చెట్టు మనక నీడను మాత్రమే కాదు,

ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. ఆయుర్వేదంలో మర్రి చెట్టుకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. మర్రి చెట్టుకు చెందిన అన్ని భాగాలు మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. మర్రి మెరడు, ఆకులు, వేళ్లు, ఊడలు అన్నీ మనకు ఉపయోగపడేవే. ఈ క్రమంలోనే ఆయా భాగాలతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది.

డయాబెటిస్ అదుపులో..: మర్రి చెట్టు ఆకులు, బెరడులో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆకులు లేదా బెరడను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. మర్రి చెట్టు ఆకులను ఉపయోగించడం వల్ల పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. మలబద్దకం తగ్గుతుంది. పొట్టలో అసౌకర్యంగా ఉన్నవారు కూడా మర్రి చెట్టు ఆకులను తీసుకుని వాటితో కషాయం తయారు చేసి తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. షుగర్ ఉన్నవారికి మర్రి చెట్టును వరంగా చెప్పవచ్చు. మర్రి చెట్టు బెరడు ఇందుకు చక్కగా పనిచేస్తుంది. దీంట్లో హైపో గ్లైసీమిక్ గుణాలు ఉంటాయి. అంటే ఇది షుగర్ లెవల్స్‌ను గణనీయంగా తగ్గిస్తుందన్నమాట. మర్రి బెరడును నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను సేవిస్తుంటే డయాబెటిస్ తగ్గుతుంది. మర్రి బెరడులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా శోషించుకునేందుకు పనిచేస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గి డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

దంతాలు, నోరు, చిగుళ్ల సమస్యలకు..: మర్రి చెట్టు ఆకులను నేరుగా అలాగే నమిలి కాసేపు అయ్యాక ఉమ్మేయాలి. ఇలా చేస్తుంటే నోట్లో



ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. ముఖ్యంగా పుచ్చిపోయిన దంతాలు ఉన్నవారు, చిగుళ్ల నుంచి రక్తం కారుతున్న వారు ఈ చిట్కాను పాటిస్తే ఫలితం ఉంటుంది. నోట్లో ఉండే పొక్కులు, పుండ్లను తగ్గించడంలోనూ మర్రి ఆకులు, బెరడు ఎంతగానోఉపయోగపడతాయి.మర్రి బెరడులోయాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. మర్రి బెరడును కాస్త పొడి చేసి అందులో కొద్దిగా నీళ్లను పోసి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని రాత్రి పూట ఆర్థరైటిస్ నొప్పులు ఉన్న చోట రాయాలి. ఇలా రోజూ చేస్తుంటే కొన్ని రోజులకు ఆర్థరైటిస్ నుంచి విముక్తి లభిస్తుంది. అలాగే శరీరంలో ఇతర చోట్లలో ఉండే నొప్పులు కూడా తగ్గిపోతాయి.


చర్మ సమస్యలకు..: మర్రి ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ ఆకులు అనేక చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా తామర, గజ్జి, ఇతర చర్మ ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. మర్రి ఆకుల పేస్ట్ లేదా బెరడు పొడి, నీటి మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానిపోతాయి. సూర్య కాంతి వల్ల చర్మం కందిపోయినా కూడా మర్రి ఆకుల మిశ్రమాన్ని ఉపయోగించవచ్చు. అలాగే మర్రి ఆకుల పేస్ట్‌లో కొద్దిగా చల్లని పాలను కలిపి ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు, చర్మంపై ఉండే దురదలు,దద్దుర్లు తగ్గిపోతాయి. ఇలా మర్రి చెట్టు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. దీని లాభాలను అసలు మరిచిపోకండి.

# కొంచెం శ్రమకే ఆయాసమా?

కొన్ని మెట్లు ఎక్కగానే ఊపిరి సరిగ్గా ఆడటం లేదా? ఆయాసంగా అనిపిస్తున్నదా? ఏ కొంచెం శారీరక శ్రమ చేసినా ఊపిరి సరిపోవడం లేదంటే దాన్ని తేలిగ్గా తీసుకోకూడదు. వయసు పెరగడం, అలసట వల్ల ఇలా జరుగుతుంది. దీన్ని అయిదు ప్రధాన ఆరోగ్య సమస్యలకు హెచ్చరికగా భావించాలి. ఏదైనా అనుమానం అనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి. తగిన చికిత్స తీసుకోవాలి. రక్తహీనత: శరీరం తగిన మోతాదులో ఎర్ర రక్త కణాలు లేదా హిమోగ్లోబిన్‌ను ఉత్పత్తి చేయకపోతే రక్తహీనత (ఎనీమియా) వస్తుంది. హిమోగ్లోబిన్ మనం పీల్చిన గాలి నుంచి ఆక్సిజన్ గ్రహించి శరీర అవయవాలకు సరఫరా చేస్తుంది. హిమోగ్లోబిన్ తగ్గితే శరీర కణజాలానికి ఆక్సిజన్ తగినంతగా అందదు. దీంతో శ్వాసించే క్రమం తగ్గిపోతుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేస్తున్నప్పుడు ఇలా జరుగుతుంది. కాబట్టి, చర్మం పచ్చబడటం, బలహీనత, అలసట మొదలైన వాటితో బాధపడుతుం టే అది రక్తహీనత లక్షణం కావచ్చు.

గుండెజబ్బులు: చిన్న ప్రయత్నానికే ఊపిరి సరిగ్గా ఆడటం లేదంటే అది గుండెజబ్బుకు సంకేతం కావచ్చు. వయసు పెరిగేకొద్ది గుండె రక్తాన్ని పంప్ చేసే శక్తి తగ్గుతూ వస్తుంది. దీంతో ఊపిరితిత్తుల్లో ఫ్లూయిడ్ పేరుకుంటుంది. మెట్లెక్కేటప్పుడు మీకు కండ్లు తిరగడం (డిజినెస్), కాళ్లవాపు, ఛాతినొప్పి లాంటి సమస్యలు వేధిస్తుంటే డాక్టర్‌ను కలవాలి. ఇది గుండె సమస్యలకు సంకేతం అయ్యుంటుంది.

ఊపిరితిత్తుల సమస్యలు: మన శరీరానికి కావాల్సిన ఆక్సిజన్‌ను సరఫరా చేయడమే ఊపిరితిత్తుల పని. శ్వాసించడం కష్టమైపోతున్నదంటే అది ఊపిరితిత్తుల సమస్య కావచ్చు. ఆస్తమా,



బ్రాంకైటిస్, ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ), క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) లాంటివి ఊపిరితిత్తుల పనితీరును దెబ్బతీస్తాయి. ఫలితంగా ఏ కొంచెం శ్రమపడ్డా శ్వాసలో ఆటంకం (డిస్ప్‌నోయియా) కలుగుతుంది. దగ్గు, శ్వాస గుర్‌గుర్‌మని రావడం (వీజింగ్), ఛాతీలో అసౌకర్యంగా అనిపిస్తుంటే జాగ్రత్తగా ఉండాలి.

ఒత్తిడి- ఆందోళన: ఒత్తిడి, ఆందోళన కారణంగా కూడా ఊపిరి సరిగ్గా ఆడదు. అధిక ఒత్తిడి వల్ల శరీరం అడ్రినలిన్ హార్మోన్‌ను ఎక్కువగా విడుదల చేస్తుంది. ఇది శ్వాసించే క్రమాన్ని పెంచుతుంది. దీంతో సరిగ్గా శ్వాస పీల్చుకోవడం లేదనే భ్రమలో పడిపోతారు.

అధిక బరువు వల్ల: అధిక బరువు ఉంటే శరీరం తన సాధారణ విధులను నిర్వర్తించడానికి మరింత ప్రయత్నం చేయాల్సి వస్తుంది. అధిక కొవ్వు వల్ల డయాఫ్రమ్, ఊపిరితిత్తుల మీద ఒత్తిడి పడుతుంది. ఇది ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీంతో ఏ కొంచెం శారీరక శ్రమ చేసినా శ్వాస సరిపోని పరిస్థితి తలెత్తుతుంది.

# ఆహారంలో ఇవి చేర్చుకోండి.. మంచి నిద్రపోండి..

కొంతమందికి రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పట్టదు. అనారోగ్య సమస్యలున్న వారు డాక్టరు చెప్పిన పద్ధతులు పాటిస్తారు. అయితే ఆరోగ్యంగా ఉన్న వాళ్లు కూడా ఈ సమస్యతో బాధపడుతుంటారు. అటువంటి వారు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే మంచి నిద్రని పొందవచ్చు. ఆర్థికంగా భారమైనా వీటిని చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. పాలకూరలో మెగ్నీషియంతో పాటు ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు ఒత్తిడిని తగ్గించి మనసును ప్రశాంతం చేయడంలో సహాయపడతాయి. అందుకే రోజూ పాలకూర తినడం మంచి నిద్రకు దారి తీస్తుంది. పాలకూర వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి శరీరం స్థిరంగా ఉంటుంది. బాదం గింజల్లో పోషకాలు చాలా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి కావాల్సిన మినరల్స్ అందుతాయి. రోజూ కొద్దిగా బాదం గింజలు తినడం వల్ల మెదడు కూడా చురుగ్గా మారుతుంది. అంతేకాకుండా ఇందులో ఉన్న ఆరోగ్యకరమైన కొవ్వులు మంచి నిద్రకు సహాయపడతా యి. అందుకే నిద్ర సమస్యలు ఉన్నవారు బాదం తినడం అలవాటు చేసుకోవాలి. అవకాడో పండులో కూడా మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన కొవ్వులు, పొటాషియంతో నిండి ఉంటుంది. అవకాడో తినడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి శరీరంలోని రసాయనాలు సరిగ్గా పనిచేస్తాయి. ఫలితంగా మంచి నిద్ర వచ్చే అవకా శం ఉంటుంది. గుమ్మడి గింజలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో మెగ్నీషియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. వీటిని రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కండరాలు రిలాక్స్ అవు తాయి. మానసిక ఒత్తిడి తగ్గి నిద్ర మెరుగుపడుతుంది. గుమ్మడి గింజలు నిద్ర సమస్యలకు ఒక సహజమైన పరిష్కారం. క్వినోవా మెగ్నీషియం, ప్రోటీన్, ఫైబర్ అధికంగా కలిగిన ఆహారం. ఇవి తినడం వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉ




ంటాయి. మంచి నిద్రకు కూడా సహాయ పడుతుంది. ఇది శరీరశక్తిని పెంచడంలో కూడా మేలు చేస్తుంది. బ్లాక్ బీన్స్‌లో కూడా మెగ్నీషియం, ప్రోటీన్, ఫైబర్ మంచి మోతాదులో ఉంటాయి.


ఈ బీన్స్‌ను సలాడ్, సూప్,కూరలలో వేసితినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ఇవి ఒత్తిడిని తగ్గించి శరీరాన్ని ప్రశాంతంగా ఉంచి నిద్రకు సహాయపడతాయి. అరటి పండులో కూడా మెగ్నీషియం ఉంటుంది. ఇందులో పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాలను రిలాక్స్ చేసి శరీర ఒత్తిడిని తగ్గిస్తుంది. దాంతో మానసిక ప్రశాంతత కలుగుతుంది. నిద్ర మరింత హాయిగా వస్తుంది.

సాల్మన్ చేపల్లో మెగ్నీషియం, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించి నిద్ర నాణ్యతను పెంచడంలో సహాయపడతాయి. ఈ చేపలు తినడం వల్ల శరీరం, మనస్సు రెండూ బాగా విశ్రాంతి పొందుతాయి. ఈ విధంగా మెగ్నీషియం ఉన్న ఆహారాలు మంచి నిద్రను అందించి ఆరోగ్యానికి తోడ్పడతాయి.

# లెట్స్ పిల్లో టాక్!

ప్రస్తుతం భార్యాభర్త.. ఇద్దరూ ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితులు. ఓవైపు ఆఫీస్.. ఇంటి పనులంటూ ఉరుకులు పరుగులు. మరోవైపు పిల్లలు, వారి చదువులు. పెద్దవాళ్ల బాధ్యతలు! వెరసి.. క్షణం తీరికలేని జీవితాలు! దంపతులకు కాస్తంత సమయం దొరకడం కూడా గగనమే అవుతున్నది.ఒకవేళ దొరికినా.. ఇద్దరూ ఏకాంతంగా గడపడం కూడా కష్టంగా మారుతున్నది. ఫలితంగా..భార్యాభర్తల మధ్యదూరం పెరుగు తున్నది. ఈ సమస్యకు 'పిల్లో టాక్' ఓ పరిష్కారం చూపుతున్నది.దంపతులు ఎంత సన్నిహితంగా ఉంటే.. వారి మధ్య బంధం అంత బలంగా ఉంటుంది. మనసు విప్పి మాట్లాడుకుంటేనే.. సాన్నిహిత్యం పెరుగుతుంది. కానీ, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో చాలామందికి అలాంటి సమయం దొరకడం లేదు. దొరికినా.. కొంతమంది తమ భాగస్వామితో అన్ని విషయాల్నీ స్వేచ్ఛగా చెప్పుకోలేకపోతున్నారట. తమ ఇష్టాయిష్టాలు, భవిష్యత్తు లక్ష్యాల గురించి పంచుకోవడానికీ ఆసక్తి చూపించడం లేదట. చెబితే భాగస్వామి ఎలా రియాక్ట్ అవుతారో.. తమ ఇష్టాయిష్టాలు, లక్ష్యాలను గౌరవిస్తారో లేదోనన్న సందిగ్ధమే ఇందుకు కారణమని నిపుణులు అంటున్నారు. ఇలాంటి వాళ్లు 'పిల్లో టాక్'తో ఒక్కటవ్వొచ్చని చెబుతున్నారు.

మనసులు దగ్గర..: రాత్రిపూట పడకగదిలో భార్యాభర్తలు ఇద్దరూ ఏకాంతంగా, మనసు విప్పి మాట్లాడుకోవడమే.. పిల్లో టాక్! దీనివల్ల భార్యాభర్తల శరీరాల్లో 'ఆక్సిటోసిన్' అనే ప్రేమ హార్మోన్ విడుదలవు తుంది. ఇది మానసిక సమస్యలను దూరం చేస్తుంది. మనసుకు ప్రశాంతత చేకూరుస్తుంది. దంపతుల మధ్య దూరం తగ్గడంతోపాటు ఒకరినొకరు అర్థం చేసుకునే సమయం చిక్కుతుం



ది. భాగస్వామి మనసులో కోరికలు తెలుసుకోవడంతో పాటు వాటిని నెరవేర్చడానికీ అవకాశం ఉంటుంది. అందుకే.. భార్యాభర్తలు రోజంతా ఎంత బిజీగా ఉన్నా.. రాత్రిపూట కనీసం ఓ అరగంటైనా మనసు విప్పి, ఏకాంతంగా మాట్లాడుకోవాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఇవి వద్దే వద్దు..: అయితే, చాలామంది 'పిల్లో టాక్'లో లేనిపోని సమస్యలను ముందేసుకుంటారు.

దొరక్కదొరక్క దొరికిన సమయాన్ని దుర్వినియోగం చేసుకుంటారు. ఎప్పుడో జరిగిన గొడవలు, ఆఫీస్ సమస్యలు, పిల్లల చదువులు,పెద్దల ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను చర్చిస్తుంటారు. ఇలాంటి చర్చలవల్ల సరదాగా సాగాల్సిన సమయం.. వృథాగా గడిచిపోతుంది. ఒక్కోసారి పాతగొడవలు ముందుకొచ్చి.. దంపతుల మధ్య దూరం పెరిగే ప్రమాదమూ ఉంటుంది. వాటికి బదులుగా పెళ్లినాటి జ్ఞాపకాలు, హనీమూన్ మధురానుభూతులు, ఇచ్చిపుచ్చుకున్న కానుకలు, ఇద్దరి మధ్య జరిగిన సరదా సంఘటనలు.. ఇలాంటివి గుర్తుకు తెచ్చుకుంటే మంచిది.

# ఆ చిన్నారులు చిరంజీవులు...!







అమ్మానాన్న కలల పంట పిల్లలు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఆ పిల్లలని కనుపాపల్లా కాచుకుంటారు. బిడ్డకి ఏ చిన్న కష్టమొచ్చినా తల్లడిల్లిపోతారు. అలాంటి పిల్లలు తమ కళ్లెదుటే కన్నుమూస్తే.. అది వాళ్లకి భరించలేని దు:ఖం. ఆ తీరని శోకం వాళ్లని జీవితాంతం వెంటాడుతుంది. 'చనిపోయిన ఆ బిడ్డలు ఇక తిరిగి రారు' అన్నది నిజం. అయితే ఇటీవల కేరళలో ఓ యువజంట తీసుకున్న నిర్ణయం చనిపోయిన వాళ్ల పది నెలల చిన్నారిని మరలా జీవించేలా చేసింది. పాప కళ్లు, గుండె, కాలేయం, కిడ్నీలు దానం చేసి ఆ తల్లిదండ్రులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఈ సంఘటన తరువాత దేశంలో చిన్న వయసులో అవయవదానం చేసిన పిల్లల గురించిన వివరాలు తెలుసుకుంటే కళ్లు చెమర్చక మానవు. అదే సందర్భంలో ఆ పిల్లల తల్లిదండ్రులు తీసుకున్న అవయవదాన నిర్ణయంతో 'ఆ పిల్లలు చిరంజీవులు' అనకుండా ఉండలేం. కేరళలోని పతనం తిట్ట జిల్లా మల్లపల్లిలో అలిన్ షెరిన్ అబ్రహం(పది నెలలు)కి ఫిబ్రవరి 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స అందిస్తున్న డాక్టర్లు పాపకి బ్రెయిన్ డెడ్ అయ్యిందని చెప్పారు. ఇది ఆ తల్లిదండ్రులకి ఘోర విషాదం. అయితే వాళ్లు అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారు. పాప గుండె కవాటాన్ని శ్రీ చిత్ర తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీకి, కాలేయాన్ని కిమ్స్ ఆసుపత్రికి, మూత్రపిండాలను తిరువనంతపురం మెడికల్ కాలేజీకిఅందజేశారు. ఆమె కళ్ళను కంటి బ్యాంకుకు దానం చేశారు. తల్లిదండ్రులు తీసుకున్న ఈ నిర్ణయ ంతో కేరళలోనే అతి చిన్న అవయవదాతగా పాప పేరు నిలిచిపో యింది. పాప అంత్యక్రియ ల్లో రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి వీణా జార్జ్‌తో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ కార్యక్రమానికి వచ్చారు. వీణా జార్జ్ పాప గురించిన వివరాలతో సోషల్ మీడియాలో చేసిన పోస్టు ద్వారా ఈ విషయం వెలుగులోనికి వచ్చింది. తీవ్ర బాధలో ఉన్నప్పటికీ ఇతరుల ప్రాణాలని కాపాడడానికి తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయానికి మంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.

**పదిహేనేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో...:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సంఘటన ఇది. రెవిన్యూ ఆఫీసర్ కిషోర్ కుమార్, స్కూలు టీచర్ హైమావతికి 2010 జూలై 8న ఆడశిశువు జన్మించింది. ప్రసవ సమయానికి ముందే పాప పుట్టడంతో ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచారు. రెండురోజులు సాధారణంగా ఉన్న ఆ బిడ్డ పరిస్థితి క్షీణించి మరో రెండు రోజులకే మరణించింది. ఈ బాధ ఆ యువ జంటని ఎంతో కుంగదీసింది. అయినా వాళ్లు పాప గుండె కవాటాలని, కళ్లని దానం చేశారు. 'రోజుల వ్యవధిలో చనిపోయిన ఆ బిడ్డ అవయవాలు చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతున్న ఇంకొందరి బిడ్డలకి జీవితం ప్రసాదిస్తాయి' అన్న ఆలోచన వచ్చిన ఆ అమ్మానాన్నని ఎంతోమంది ప్రశంసించారు.

దేశంలో ఎంతోమంది పిల్లలు, గుండె కవాటాలు లేకపోవడం/ అభివృద్ధి చెందకపోవడం అనే లోపాలతో పుడతారు. గుండెలోని ఈ పుట్టుకతో వచ్చే లోపాలను పల్మనరీ అట్రేసియా, ట్రంకస్ ఆర్టెరియోసస్ అని పిలుస్తారు. ఆ పరిస్థితులతో జన్మించిన శిశువులకు ఊపిరితిత్తులకు సరైన రక్త ప్రవాహం ఉండదు. వారికి కుడి జఠరిక నుండి పల్మనరీ ఆర్టరీ (ఇది ఊపిరితిత్తులకు రక్తాన్ని సరఫరా చేస్తుంది) వరకు రక్తనాళాన్ని తిరిగి నిర్మించాల్సిన అవసరం ఉంది. శిశువు దాతల నుండి ఈ చిన్న పరిమాణ కవాటాలను పొందడం చాలా కష్టం, అరుదు. వాణిజ్యపరంగా లభించే గుండె కవాట గొట్టాలను విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలి. ఇవి చాలా ఖరీదైనవి. ఇలాంటి పరిస్థితుల్లో నవజాత దాతలు ఈ గుండె వ్యాధి ఉన్న పిల్లలకి కొత్త జీవితాన్ని ఇస్తారు. అలా మీ బిడ్డ మరొకరికి జీవితాన్ని ఇచ్చింది. తను బతికింది స్వల్ప కాలమే.. కానీ పెద్ద విజయం సాధించింది' అని అప్పట్లో ఎంతోమంది హైమావతి దంపతులని కొనియాడారు.

**2006లో 18 నెలల శౌర్య:** నాలుగు తరాలు ఇండియన్ ఆర్మీలో సేవలందించిన శౌర్య కుటుంబం హైద్రాబాద్‌లో నివసించేది. శౌర్య తండ్రి సిద్ధార్థ్ మాలిక్ 'సేన' పతక విజేత, తాత, ముత్తాతలు కూడా అంతటి గౌరవాన్ని పొందారు. మనవడిని కూడా ఆ స్థాయిలో చూడాలని వాళ్లంతా కలలు కన్నారు. కానీ 2006 డిసెంబరు 8న ఏడాదిన్నర వయసున్న శౌర్య ఆడుకుంటూ బాల్కనీ నుండి కిందికి పడిపోయాడు. డాక్టర్లు బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. ఇంత తీవ్ర బాధలో కూడా శౌర్య కుటుంబం తన అవయవాలు దానం చేయాలని నిర్ణయించుకున్నారు. డిసెంబరు 10న శౌర్య కళ్లని ఎల్‌వి ప్రసాద్ కంటి ఇనిస్టిట్యూట్‌కి, కిడ్నీలని 31 ఏళ్ల పురుషుడికి దానం చేశారు. కింద పడిపోవడంతో శౌర్య కిడ్నీలు కుంచించుకుపోయాయి. అయినా అవి కొత్త శరీరంలో అమరిపోయాయి. 'శస్త్రచికిత్స తరువాత గ్రహీత కోలుకుని ఆరోగ్యవంత జీవితం గడుపుతున్నాడ'ని అప్పట్లో డాక్టర్లు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న శౌర్య కుటుంబ సభ్యులు ఎంతో సంతోషించారు. 'నా మనవడు యుద్ధంలో శత్రువులని చంపలేదు. అయినా తను హీరో అయ్యాడు' అని శౌర్య తాతయ్య ఆనందభాష్పాలు రాలుస్తూ ఆ విషయాన్ని అప్పట్లో మీడియాతో పంచుకున్నారు.

**గతేడాది కలకత్తాలో 12 ఏళ్ల ఉమాంగ్:** దీర్ఘకాల మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ఉమాంగ్ 8వ తరగతి చదువుతున్నాడు. చదువులో చాలా చురుకుగా ఉండేవాడు. కానీ తన ఆరోగ్య సమస్య కచ్చితంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకోవాల్సింది. 2025 మార్చి 28న ఆపరేషన్ కోసం సిఎంఆర్ఐ ఆస్పత్రిలో చేర్పించారు. దాత కోసం ఆ తల్లిదండ్రులు ఎంతో ఎదురుచూశారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు. క్రమంగా ఉమాంగ్ ఆరోగ్యం క్షీణించింది. అప్పుడు తన తల్లి జ్యోతి ఆమె రక్త నమూనాలు సరిపోకపోయినా కిడ్నీ దానం చేసింది. ఆపరేషన్ విజయవంతమైంది. ఉమాంగ్ నెమ్మదిగా కోలుకున్నాడు. అయితే క్రమంగా తన గుండె పనితీరు నెమ్మదించింది. బ్రెయిన్ డెడ్‌గా డాక్టర్లు నిర్ధారించారు. ఆ సమయంలో జ్యోతి ఇంకా ఆస్పత్రి బెడ్‌పైనే ఉంది. ఇది ఆ తల్లికి పెను విషాదం. అయినా తను ఉమాంగ్ అవయవాలు దానం చేసేందుకు సిద్ధమైంది. అప్పుడు ఆమె మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరికీ కంట తడిపెట్టిస్తాయి. 'నా కొడుకు చాలా దయ గలవాడు. వాడు బాగా చదివేవాడు. 'ఎఐ' టెక్నాలజీ అంటే వాడికి చాలా ఇష్టం. ఆరోగ్యం సహకరించకపోయినా ఇంటికే పరిమితమైనా రకరకాల పనులు చేసేవాడు. ఎప్పుడూ నిరుత్సాహంగా, నిస్సహాయంగా ఉండేవాడు కాదు. అలాంటి నా బిడ్డకి అవయవదానం సరైన సమయంలో జరగలేదు. దాతల కోసం ఎదురుచూపులు ఎంత భయంకరంగా ఉంటాయో నేను అనుభవించాను. ఇప్పుడు నా బిడ్డ మరొకరి జీవితం నిలిచేందుకు దాతగా మారుతున్నాడు' అని జ్యోతి చెప్పింది. తల్లిదండ్రులు తీసుకున్న ఈ నిర్ణయంతో డాక్టర్లు ఉమాంగ్‌కి వైద్యపరీక్షలు చేశారు. తన కాలేయం ఒక్కటే దానానికి ఉపయోగ పడుతుందని తెలుసుకుని వెంటనే కాలేయ మార్పిడి అవసరమైన మరో చిన్నారికి ఉమాంగ్ లివర్‌ని ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరణించిన ఆ బిడ్డలు తిరిగి రారు..



## రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

### డాలర్‌తో వాణిజ్యం కొనసాగితే తగ్గనున్న పసిడి

### అంతర్జాతీయ నిపుణుల వెల్లడి

న్యూఢిల్లీ, : అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థితి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్ధరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ.1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20 బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50? వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి.

## ఆర్గానిక్ వస్తువుల కోసం యాప్

హైదరాబాద్, : బ: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. సేంద్రియ ఉత్పత్తులకు ప్రత్యేక యాప్ తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్‌ను సిద్ధం చేస్తోంది. నకిలీల నుంచి విముక్తి కల్పించేలా యాప్ తీసుకొస్తున్నారు. ఈ యాప్‌లో సమగ్ర సమాచారం ఉండేలా ప్లాన్ చేశారు. అటు రైతులు, ఇటు ప్రజలకు ఉపయోగంగా ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ యాప్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు.తెలంగాణలో రైతులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొంతకాలంగా ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తులు ఉపయోగిస్తున్నారు.. కొంతకాలంగా విక్రాలు కూడా పెరిగాయి. ఇదే క్రమంలో ఆర్గానిక్ పేరుతో నకిలీవి కూడా మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.. అసలు ఏదో, నకిలీవి ఏవో తెలియడం లేదు.. రైతులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఓ యాప్‌ను తీసుకొస్తోంది. త్వరలోనే ఆర్గానిక్ యాప్‌ను సిద్ధం చేస్తామని అధికారులు చెబుతున్నారు. రైతులు వారి ఉత్పత్తులతో ఆదాయం పెంచుకునేందుకు ఈయాప్ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. సాగును ప్రోత్సహించేందుకు రాయితీలూ ఇవ్వనుంది. తెలంగాణలో 50వేల ఎకరాల్లో 10వేలమంది వరకు రైతులు ఆర్గానిక్ వ్యసాయం చేస్తున్నారు. వరితో పాటుగా కూరగాయలు, నూనె




గింజలు, పప్పుధాన్యాలు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు పండ్ల తోటలు కూడా సాగు చేస్తున్నారు. రైతులు ఈ ఆర్గానిక్ సాగు కోసం ఎలాంటి పురుగుల మందు, ఎరువులు, ఇతర కెమికల్స్ ఉపయోగించరు. కేవలం జీవ పదార్థాలతో పంటల్ని సాగు చేస్తారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేయాలో తెలియని పరిస్థితి. వీరు షాపులు, షాపింగ్ మాల్స్, షాపులకు ఈ ఉత్పత్తుల్ని పంపిస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తుల్ని పెద్దగా ఎగుమతి కూడా చేయడం లేదు.ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తులకు 2015లో టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ రాష్ట్ర విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆర్గానిక్ ఉత్పత్తుల కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.. లైసెన్స్ వచ్చిన తర్వాత లేబుల్స్‌తో ఈ ఉత్పత్తుల్ని విక్రయించాల్సి ఉంటుంది. అయితే తెలంగాణలో 200 సంస్థలు లైసెన్సులు తీసుకున్నాయి. రైతులు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే చాలామంది రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం లేదు. కొందరు రైతులు వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్యను వివరించారు. తాము నకిలీ ఉత్పత్తుల కారణంగా నష్టపోతున్నామని మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పెషల్‌గా యాప్ తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ఈ క్రమంలో యాప్‌ను సిద్ధం చేస్తున్నారు.టీఎస్ఎస్‌వోసీఏ (తెలంగాణ విత్తన, సేంద్రియ ధ్రువీకరణ ప్రాధికార సంస్థ) యాప్ ద్వారా సమాచారాన్ని పొందుపరుస్తారు. ఈ మేరకు రాష్ట్రంలో ఏ రైతు, ఏ పంట సాగు చేస్తున్నారో, ఎక్కడ సాగు చేస్తున్నారో, ఆ ఉత్పత్తులు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో వివరాలు అందుబాటులో ఉంటాయి. రైతుల సమాచారం (అడ్రస్, మొబైల్ నంబర్, ఫోటోలు, వీడియోలు) నమోదు చేస్తారు. ఈ యాప్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన యాప్‌ను కనెక్ట్ చేస్తారు. ఆర్గానిక్ ఉత్పత్తులు కొనుగోలు చేయడం.. ఎగుమతుల సంస్థల వివరాలు కూడా ఉంటాయి. ఉత్పత్తులకు సంబందించిన వివరాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి.

## వైసిపి ఎమ్మెల్యేతో టిడిపి ఎమ్మెల్యేల సరదా!

అమరావతి: అసెంబ్లీ ఆవరణలో తెదేపా ఎమ్మెల్యేలకు వైకాపా ఎమ్మెల్యే చంద్రశేఖర్ తారసపడ్డారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎస్ రాజు, అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డిలను వైకాపా ఎమ్మెల్యే పలకరించారు. ఈ సందర్భంగా వీరి మధ్య సరదా చిట్‌చాట్ జరిగింది. బిల్ గేట్స్ స్థాయి తెలియకుండా విమర్శించే స్థాయికి మీ పార్టీ దిగజారిపోయిందని తెదేపా ఎమ్మెల్యేలు ఆయనను అడిగారు. అసెంబ్లీకి వచ్చి బ్జడెట్ లెక్కలు అడగకుండా.. ప్రెస్‌మీట్ పెట్టి బిల్‌గేట్స్ టీ, కాఫీ ఖర్చులంటూ నవ్వులపాలయ్యారుగా.. అని ఎంఎస్ రాజు ఎద్దేవా చేశారు. అన్నీ తెలిసే నన్ను ఆడుకుంటున్నారుగా... మీకో నమస్కారం అంటూ చంద్రశేఖర్ అక్కడి నుంచి నవ్వుకుంటూ వెళ్లిపోయారు.

## అపహాస్యం చేసిన పార్టీలు.. అనైతిక పొత్తులు

హైదరాబాద్,: రాజకీయాలు అంటేనే కంపు, మురికి కూపం అన్నట్లుగా పరిస్థితులు మారిపోయాయి. ఒకప్పుడు పార్టీలకు సిద్దాంతాలు ఉండేవి. నేలు, కార్యకర్తలు విలువలకు కట్టుబడి పనిచేసేవారు. కానీ ప్రస్తుత ధనస్వామ్యంలో అధికారమే పరమావధిగా మారింది. పార్టీలు నిరుద్యోగుల ఆశ్రయ కేంద్రాలుగా మారాయి. దీంతో పదవులు దక్కించుకోవడానికి ఇష్టానుసారం పార్టీలు మారుతున్నారు. ఇక పార్టీలు కూడా సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి.. పొత్తులు పెట్టుకుంటున్నాయి. తాజాగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల వ్యవహారం చూస్తే.. ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుం ది. అధికారం కోసం బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంఐఎం, బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్, సీపీఐ, కాంగ్రెస్ సీపీఐ ఇలా ఇష్టానుసారంగా పొత్తులు పెట్టుకున్నాయి. ప్రజల తీర్పును అపహాస్యం చేశాయి.ఎన్నికల తర్వాత అనేక మున్సిపాలిటీల్లో ప్రత్యర్థి పార్టీలు కలిసి మేయర్, చైర్మన్ పదవుల కోసం పొత్తుల రాజకీయాలకు తెరతీశాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఆర్ఎస్?బీజేపీ కలయికలు, కొన్ని చోట్ల మూడు పార్టీల కూటమి కూడా కనిపించాయి. ఇలాంటి దగ్గరి ఒప్పందాలు పార్టీ కార్యకర్తల్లో కూడా విభేదాలు సృష్టించాయి. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది. ఈమేరకు తెలంగాణ పట్టణ ఓటర్లు ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు. కానీ, మ్యాజిక్ ఫిగర్ రాలేదన్న భావనతో అక్రమ పొత్తులకు తెరతీశాయి. పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రజల తీర్పును అగౌరవపరుస్తూ అధికారం చేజిక్కించుకుంటున్నాయి.అక్రమంగా పొత్తులు పెట్టుకున్నాక ఇక ఎన్నికలు ఎందుకు.. ప్రజాస్వామ్యానికి విలువ ఎక్కడ ఉంటుంది. ప్రత్యక్ష స్థానిక సంస్థల అధిపతులకు ప్రత్యక్ష ఎన్నికలే ఉండాలి. సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లాపరిషత్ అధ్యక్షుల వరకు ప్రత్యక్ష ఎన్నికలే జరగాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుంది. లేదంటే పరిస్థితి ఇంత కన్నా దారుణంగా మారుతుంది. భవిష్యత్ అంధకారం అవుతుంది. దీనిని ఎలా సరిదిద్దాలి అనేది ఆలోచించుకోవాలి. సరిదిద్దే మార్గాలు అన్వేషించాలి. ప్రజాస్వామ్యాన్ని తిరిగి గాడిన పెట్టే బాధ్యత ఓటర్లపైనే ఉంది. 75 ఏళ్ల చరిత్రలే అసాధ్యం అనుకున్నవి సుసాధ్యం అయ్యాయి. చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుంది.పాలనా సంస్కరణలు తీసుకురావాలని చాలా మంది ప్రజాస్వామికవాదులు కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి పదవికి కూడా ప్రత్యక్ష ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. అవి ఇప్పట్లో జరగకపోవచ్చు. కానీ స్థానిక సంస్థలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. అందుకే స్థానిక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి. పార్టీ సిద్ధాంతాలు లేవన్న విషయం తాజా మున్సిపల్ ఎన్నికల పొత్తుల ద్వారా అర్థమైంది..కరెక్ట్ ఎన్నికలు జరిగితే ఈ ధనస్వామ్య సిస్టం మారుతుంది. ఎక్స్ అఫీషియోలకు ఓటు ఎందుకు. స్థానిక సంస్థల్లో రోల్ ఉండడం తప్పు కాదు. కానీ ఓటు ఎందుకు అన్నది సమాధానం లేని ప్రశ్న. నేరుగాఎన్నికలు నిర్వహించేలారాజ్యాంగసవరణ చేయాలి. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి ప్రజా తీర్పును అపహాస్యం చేశాయి. అధికారం కోసం అడ్డదారులు తొక్కాయి. స్థానిక సంస్థల్లో బలంగా ఉంటే భవిష్యత్‌లో మళ్లీ గెలుస్తామన్న నమ్మకంతో పార్టీలు ఓటరు తీర్పును తుంగలో తొక్కేశారు.

## బహుళ ప్రయోజనాల సూక్ష్మ సేద్యం..

### రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలు


### అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ: సూక్ష్మ సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగుచేయడం, అధిక దిగుబడులు సాధించడం వంటి బహుళ ప్రయోజనాలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. లెక్టర్ లక్ష్మీశ బుధవారం తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, అధికారులతో కలిసి ఎ.కొండూరు మండలం, రేపూడి గ్రామ పంట పొలాలను సందర్శించారు. సూక్ష్మ సేద్యం పథకం ద్వారా ప్రయోజనం పొందుతూ రైతు జి.విష్ణువర్ధన్‌రెడ్డి సాగుచేస్తున్న మొక్కజొన్న పంటను, పరికరాలను పరిశీలించారు. పథకం ప్రయోజనాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగులో సాగునీటి యాజమాన్యం చాలా ప్రధానమైనదని.. సాగునీటి వనరుల సద్వినియోగంలో బిందు సేద్యం, తుంపర సేద్యం చాలా కీలకమైనవన్నారు. 2025-26లో 2,200 హెక్టార్లకు రాయితీపై బిందు, తుంపర సేద్య పరికరాలను అందించాలనే లక్ష్యంతో జిల్లాలో ఏపీ మైక్రో ఇరిగేషన్ పథకాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామన్నారు. ఈ లక్ష్యానికి మించి కూడా 3,500 హెక్టార్ల వరకు రైతులకు ప్రయోజనం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏడు కంపెనీల ద్వారా పరికరాలు అమర్చుతున్న వివరించారు.

# ఓవర్సీస్‌లో 'రాకాస' జోరు..

## 350కి పైగా థియేటర్లలో భారీ విడుదలకు ప్లాన్



యంగ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం 'రాకాస'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈసినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ 'రాకాస'ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవల విడుదలైన 'రాకాస' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయంఅందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా 'రాకాస' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.




# 'ఫౌజీ'తో మళ్లీ యాక్షన్‌కు రెడీ



రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా సినీ పరిశ్రమలో అడుగుపెట్టి, ప్రస్తుతం భారతదేశంలోనే అతిపెద్ద సూపర్‌స్టార్లలో ఒకరిగా ఎదిగారు ప్రభాస్. ఇప్పుడు వరుస పాన్ ఇండియా చిత్రాలతో అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. భారీ బడ్జెట్ సినిమాలు, దేశవ్యాప్త విడుదలలు, అంతర్జాతీయ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకున్న కథలతో ఆయన రేంజ్ మరింత పెరుగుతోంది. సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా వందల కోట్ల వసూళ్లు సాధించడం ప్రభాస్ ప్రత్యేకతగా ట్రేడ్ వర్గాలు చెబుతుంటాయి. ఇలాంటి సమయంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్రబృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉండగా ప్రభాస్ తదుపరి చిత్రం స్పిరిట్‌పై కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ చిత్రానికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తుండగా, పోలీస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రీ నటిస్తుండగా, టి-సిరీస్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించగా, ఈ చిత్రం వచ్చే ఏడాదిమార్చి 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ది రాజా సాబ్‌తో ఆశించిన ఫలితంఅందుకోలేకపోయిన ప్రభాస్‌చేతిలో ప్రస్తు తం ఫౌజీ, స్పిరిట్‌తో పాటు సలార్ 2, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ వరుస చిత్రాలతో ప్రభాస్ రేంజ్ మరింత పెరగడం ఖాయమనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# వారణాసిలో శివభక్తుడిగా కనిపిస్తా: ప్రకాశ్ రాజ్



భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం పాన్ వరల్డ్ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటి వరకు సినిమా విషయాలపై గోప్యత పాటించిన రాజమౌళి, ఇటీవల ఒక్కో అప్డేట్‌ను బయట పెడుతూ అభిమానుల్లో హైప్‌ను మరింత పెంచుతున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిం చనుండగా, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తోంది. మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ'పాత్రలో కనిపించనున్నాడు. ఈ ముగ్గురు ప్రధాన పాత్రల ఫస్ట్ లుక్స్‌ను ఇప్పటికే చిత్రబృందం విడుదల చేయగా, టైటిల్ టీజర్ ద్వారా 'వారణాసి వరల్డ్' ఎలా ఉండబోతుందో ఒక విజువల్ శాంపిల్‌ను చూపించారు. ఓ హాలీవుడ్ ఇంటర్వ్యూలో రాజమౌళి సినిమా జానర్, కథ నేపథ్యంపై స్వల్ప హింట్స్ కూడా ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో రామాయణానికి సంబంధించిన ఓ ఎపిసోడ్ కూడా ఉండబోతుందని రాజమౌళి స్వయంగా వెల్లడించారు. కొన్ని నిమిషాల పాటు మహేష్ బాబు శ్రీరాముడి పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. ఆ ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యిందని, ప్రస్తుతం వీఎఫ్‌ఎక్స్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఈ అంశం సినిమా మీద అంచనాలను మరింత పెంచింది. ఇక తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ సినిమాలో నటిస్తున్న విషయం కొంతకాలం క్రితమే వెల్లడించగా, ఇప్పుడు తన పాత్రను కూడా స్వయంగా బయటపెట్టారు. ఇటీవల ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో పాల్గొన్న ఆయన, 'వారణాసి' చిత్రంలో తాను మహా శివభక్తుడి పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. ఈ పాత్ర తన నటనా జీవితంలో మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రకాశ్ రాజ్ గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో నటించారు. అలాగే మహేష్ బాబుతో 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకు అనేక హిట్ చిత్రాల్లో కలిసి నటించారు. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆదరణ ఉంది. గతంలో 'ఢమరుకం' చిత్రంలో శివుడి పాత్రలో కనిపించిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు శివభక్తుడిగా నటించడంవిశేషం. ప్రస్తుతం 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌కు చిత్ర బృందం సిద్ధమవుతోంది. విజువల్ గ్రాండియర్, మైథాలజీ ఎలిమెంట్స్, యాక్షన్ అడ్వెంచర్ మేళవింపుతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సమ్మర్ సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అభిమానులు మాత్రం ఈ సినిమాను భారతీయ సినిమా గర్వంగా నిలిచే ప్రాజెక్ట్‌గా భావిస్తూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పొరపాటుగా మాట్లాడాను.. క్షమించండి

తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ సినీ నటి త్రిషపై తాను చేసిన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన త్రిషకు క్షమాపణ చెప్పారు. పొరపాటుగా ఆ వ్యాఖ్యలు చేశానని, తనను క్షమించాలని కోరారు. తనపై ఆయన చేసిన వ్యాఖ్యల పట్ల నటి త్రిష తీవ్రంగా స్పందించారు. రాజకీయాల్లో ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడతారని తాను అనుకోలేదని, సంబంధం లేని విషయాల్లోకి తనను లాగవద్దని త్రిష మండిపడ్డారు. త్రిష స్పందించిన కొద్దిసేపటికే నైనార్ నాగేంద్రన్ తన వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేశారు. "ఇవి పొరపాటున చేసిన వ్యాఖ్యలు. బీజేపీ అఖిల భారత మహిళా విభాగం నాయకురాలు వానతి శ్రీనివాసన్, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలై నాతో ఈ వ్యాఖ్యల గురించి మాట్లాడారు. నా వ్యాఖ్యల పట్ల బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను" అని నాగేంద్రన్ ప్రకటన విడుదల చేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరి మనసును బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని, అలాగే ఎవరి మనసును బాధపెట్ట కూడదనే అనుకుంటానని అన్నారు. కాగా, ఇటీవల బహిరంగ సభలో నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. తనలా సొంతగా పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. దీనిపై నాగేంద్రన్ స్పందిస్తూ, విజయ్‌కి రాజకీయ అనుభవం లేదని, మొదట త్రిషతో బంధం నుంచి బయటకు వచ్చి తన కుటుంబంతో మమేకం కావాలని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు తమిళనాడులో రాజకీయ దుమారం రేపాయి.



# నేను ఇండియాలోనే ఉండాలనుకుంటున్నా



సౌత్ నుంచి బాలీవుడ్ వరకు వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి తాప్సీ పన్ను మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 2010లో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఝుమ్మంది నాదం సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన ఆమె, 'మిస్టర్ పర్ఫెక్ట్', 'వీర', 'మొగుడు', 'దరువు', 'షాడో','గుండెల్లో గోదారి' వంటి చిత్రాల్లో నటించారు. అయితే తెలుగులో ఆశించిన స్థాయిలో విజయాలు అందుకోలేకపోవడంతో బాలీవుడ్‌పై దృష్టి సారించారు. హిందీ చిత్రసీమలో మాత్రం తాప్సీ తన కెరీర్‌ను పూర్తిగా మలుచుకున్నారు. గ్లామర్ పాత్రలకు భిన్నంగా కథా ప్రాధాన్యత గల పాత్రలను ఎంచుకుంటూ నటనతో ప్రత్యేక గుర్తింపుపొందారు. ముఖ్యంగా పింక్,నామ్ శభాన, థప్పడ్, ముల్క్ వంటి సినిమాలతో ఆమె నటిగా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ కథలను ఎంచుకోవడం ఆమె ప్రత్యేకతగా మారింది. ఇటీవల ఓ ప్రముఖ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తాప్సీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాపిడ్ ఫైర్ రౌండ్‌లో "మీకు ఇష్టమైన రాజకీయ నాయకుడు ఎవరు? నరేంద్ర మోదీనా? లేక రాహుల్ గాంధీనా?" అనే ప్రశ్న ఎదురవ్వగా తాప్సీ నవ్వుతూ మోదీ ఫోటో వైపు చేతులు జోడించి నమస్కారం చేశారు. వెంటనే "నాకు ఇంకా ఈ దేశంలోనే ఉండాలని ఉంది" అంటూ చమత్కారంగా సమాధానం ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు ఆమె చమత్కారాన్ని మెచ్చుకుంటూ స్మార్ట్‌గా హ్యాండిల్ చేసిందని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఈ వ్యాఖ్యలను రాజకీయ కోణంలో విశ్లేషిస్తూ ట్రోలింగ్‌కు దిగుతున్నారు.

అభిమానులు మాత్రం తాప్సీ ఎప్పటిలాగే బోల్డ్‌గా మాట్లాడిందని ఆమెకు మద్దతు ఇస్తున్నారు. ఇక గతంలో కూడా తాప్సీ టాలీవుడ్‌పై చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో హీరోయిన్‌లకు సరైన ప్రాధాన్యం ఉండదని, మహిళా పాత్రలకు కథలో బలం తక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తాజాగా "నేను ఇండియాలోనే ఉండాలనుకుంటున్నా" అన్న ఒక్క మాటతో మళ్లీ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చారు. ఆమె కామెంట్స్‌పై ఇంకా చర్చ కొనసాగుతూనే ఉంది.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Narendra Printers, 64-156, U/S Old Bus Stand Kurnool, Published from : H.No. 2nd Floor, Reddy Building, Bhagyanagar, Kurnool, A.P.
APTEL/2108/28008., Editor : GONGULURI VENUGOPAL SHARMA, Cell : 9440391525, E-mail : Prajadarbar94@gmail.com